# పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తిచేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

*మహబూబాబాద్, ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన



6 పేజీలో


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 18, మే 2024 | 16 పేజీలు


# స్థానిక పోరుపై సీఎం రేవంత్ ఫోకస్



- పరిపాలనపై దృష్టిసారించిన రాష్ట్ర ప్రభుత్వం
- నేడు క్యాబినెట్ సమావేశం
- కీలక నిర్ణయాలు తీసుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి టీమ్

16 పేజీలో


*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

గత సంవత్సరం డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన హస్తం పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో పాంచ్‌న్యాయ్ పథకాలతో నిన్నటి వరకు తెలంగాణలో జరిగిన ఎంపి ఎన్నికల్లో దూకుడు పెంచిన సీఎం రేవంత్‌రెడ్డి టీమ్ త్వరలోనే పంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించింది. అంతేగాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ముఖ్యంగా రైతంగానికి ఇచ్చిన రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఆదాయ వనరులు సమకూర్చుకొనే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది. అందులో భాగంగానే అనేక కీలక అంశాలపై చర్చించడానికి నేడు క్యాబినెట్ సమావేశం సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ క్యాబినెట్‌లో రైతు రుణమాఫితో పాటు లోటు బడ్జెట్‌ను పూడ్చుకోవడానికి ఆదాయాన్ని ఎలా సమ కూర్చు కోవాలో ప్రజాపరిపాలనపై దృష్టి సారించే దిశగా కీలకమైన నిర్ణయాలు, సీఎం రేవంత్‌రెడ్డి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే పంచాయతీ ఎన్నికల పోరుకు సైతం సిద్ధమవ్వాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచన లివ్వడమే కాకుండా రాభోయే రెండు నెలల్లో పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసి, జడిపటిసి, ఎన్నికలను పూరినత చేసుకొని

# కార్పొరేట్ గాలం

- ఇంటర్ అడ్మిషన్ల వేట
- విద్యార్థుల ఇంటిబాట పట్టిన పీఆర్‌ఓలు
- తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నాలు
- నిత్యం ఫోన్‌కాల్స్
- నిబంధనలు బేఖాతరు చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలు
- పట్టించుకోని అధికారులు

వివరాలు 2 లో..



*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అప్పుడే అడ్మిషన్ల దందాకు తెరలేపాయి. హలో నమస్కారమండి.. మీపాప/బాబు పదో తరగతి అయిపోయింది కదండి..ఇంటర్‌కు ఎం ప్లాన్ చేస్తున్నారు.? మాది కార్పొరేట కాలేజీ.. ఏసీ, నాన్ ఏసీ తరగతి గదులతో పాటు ఐఐటీ, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ఇతర కోర్సుల్లో స్పెషల్ క్లాసులు ఉంటాయి, ఇప్పుడు జాయిన్ అయితే డిస్కౌంట్ కూడా ఇస్తున్నాం..వేసవి సెలవుల తర్వాత సీట్లు ఉండవు...ఫీజులు పెరుగుతాయి మీ ఇష్టం ఆలోచించుకోండి.. ఇలా జిల్లాలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ప్రత్యేకంగా పీఆర్‌ఓలను నియమించుకుని ఆడ్మిషన్ల కోసం గాలం వేస్తున్నాయి.

**తల్లిదండ్రులను ఆకట్టుకునేందుకు..** పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు చేర్చుకునేందుకు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు రంగం లోకి దిగాయి. వార్షిక పరీక్షల ఫలితాలు రావడంతో విద్యా ర్థుల తల్లి దండ్రు లను

# మిస్టరీ వీడిన అంగన్ వాడీ టీచర్ హత్య



2 లో..

- అనధికాలంలో ఎంతో కృషి చేసి దుండగులను పట్టుకున్న పోలీసులు
- సాంకేతిక పరిజ్ఞానంతో బయట పడిన హంతకులు
- రొయ్యూరు గ్రామస్తులుగా వెలుగులోకి వచ్చిన దుర్ఘటన
- పస్ర సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కృషిని అభినందించిన ములుగు డీఎస్పీ రవీందర్

*మేడారం, ప్రభాతవార్త :*

ప్రజల అనుమానాలకు తావు లేకుండా పోలీసులు చేసిన విశేష కృషితో అంగన్ వాడీ టీచర్ హత్య కేసులో మిస్టరీ

# అకాల వర్షం అన్నదాత ఆగమాగం



8 లో..

- చేతికందిన వరి ధాన్యం నీటిపాలు
- పెట్టుబడులు రావని కర్షకుల కన్నీరు
- ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

దేశానికి పట్టేడన్నంపెట్టే అన్నదాతలు అకాల వర్షాలకు, వడగండ్లకు ఆగమాగం అవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత రెండు రోజులుగా ఈదురు గాలులతో పిడుగులతో అకాల వర్షాలు కురుస్తుండటంతో కర్షకులు కన్నీరు పెట్టుకుంటున్నారు. చేతికందిన వరి ధాన్యం కల్లాల్లోనే తడిచి ముద్దవ్వడమే కాకుండా పంట చేల్లలో ఉన్న వరి నేలవారి మొలకలు వస్తుండటంతో రైతులు జీర్ణించుకోలేక పోతున్నారు. చేతికందిన పచ్చని పంటను చూసి సంబరపడాల్లో అకాల వడగండ్ల వర్షంతో పంట నాషనం అవుతుంటే దిక్కుతోచని స్థితిలో రైతులు బిక్కు బిక్కుమంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభం కావడం, అకాల వర్షాలతో కష్టాలు తప్పడం లేదు. వరి కుప్పల క్రింద నీళ్లు చేరి వరి ధాన్యం బురదలో

# కార్పొరేట్ గాలం

**మొదటి పేజీ తరువాయి :**

ఆకట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. కూలీనాలీ చేసైనా తమ పిల్లలను మంచి కళాశాలలో చదివించాలని ఆలోచనలో ఉన్న తల్లిదండ్రులను అందిన కాడికి దోచుకునేందుకు కార్పొరేట్ కళాశాలలు సిద్ధమవుతున్నాయి. అందించేది అరకొర విద్యే అయినప్పటికీ.. ఆకట్టుకునేలా బ్యాచ్‌కో పేరుపెట్టి..రంగు రంగుల బ్రౌచర్ల చూపుతూ రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు.

**అడ్మిషన్ల కోసం ఎంట్రెన్స్ టెస్టులు..**

ప్రైవేట్ యాజమాన్యాలు సీట్ల కొరత పేరతో ముందస్తు అడ్మిషన్లను ఇస్తున్నాయి. ముందస్తు అడ్మిషన్ల చేర్పుకునేందుకు ఎంట్రాన్స్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించకూడదు. అడ్మిషన్స్ కోసం ఎంట్రాన్స్ ఎగ్జామ్ నిర్వహించడం వల్ల పిల్లలో మానసిక స్థితి పరిస్థితిపై తీవ్రంగా ప్రభావం చూపెట్టే అవకాశం ఉంది.

**పీఆర్‌వోల వేధింపు..**

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పీఆర్‌వోలు జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాలలో రెండు నెలల క్రితమే తిష్టవేశారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేస్తూ అడ్మిషన్లు తీసుకోవాలని చెబుతున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులను కలుస్తూ వారికి విందులు ఇస్తున్నారు. తమ కళాశాలలో అడ్మిషన్లు ఇప్పించాలని ఆఫర్లు ప్రకటిస్తున్నారు. అడ్మిషన్లు ఎక్కువగా చేసిన పీఆర్‌ఓలకు ఇన్సెంటీవ్‌లు సైతం అందజేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే లెక్చరర్లు ఇతరులు ఎవరైనా అడ్మిషన్లు చేస్తే వారికి కూడా ఇన్సెంటీవ్‌లు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**భారీగా ఫీజులు..**

హైదరాబాద్‌లో కార్పొరేట్ సంబంధించి జిల్లా నుంచి ఏటా రెండు వేల నుంచి మూడు వేల మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందుతున్నారు. ఐఐటీ, నీట్, ఏసీ సౌకర్యాలు ఉన్న కళాశాలలో ఏడాదికి రూ.3 లక్షలు, సాధారణ చదువులకు రూ.1.50 లక్షలు వసూలు చేస్తున్నారు. దీంతో ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ మోడల్, వెల్ఫేర్ కళాశాలలు ఉన్నా అడ్మిషన్లు అంతంతమాత్రంగానే ఉన్నాయి.

**నిబంధనలకు వ్యతిరేకంగా..**

ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల ప్రవేశాల ప్రక్రియ నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలు గాలికి వదలి అడ్మిషన్లను తీసుకుంటున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య : గోపాల్, డీఐఈఓ**

అడ్మిషన్లు ఎంట్రన్స్ నిర్వహిస్తున్నట్లు తమకు ఎలాంటి సమాచారం లేదు. యాజమాన్యాలు అడ్మిషన్ టెస్టులు నిర్వహించొద్దు. అలాగే ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన లెక్చరర్లతో మెరుగైన విద్య అందిస్తున్నాం. తల్లిదండ్రులు ఆలోచించి, తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సైతం ఉచితంగా అందజేస్తున్నాం. స్కాలర్‌షిప్ కూడా పొందవచ్చు

# మిస్టరీ వీడిన అంగన్‌వాడీ టీచర్ హత్య...!

**మొదటి పేజీ తరువాయి :**

వీడింది. అంగన్‌వాడీ టీచర్‌ను దారుణంగా ఈ నెల 14న హత్య చేసిన విషయం విధితమే. మండలంలోని కాటాపురంలోని అంగన్‌వాడీ కేంద్రం -3లో రడం సుజాత అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. ఆమెను ఇద్దరు దుండగులు మోటార్‌బైక్‌పై తీసుకుని వెళ్ళి దారుణంగా హత్య చేయడం జిల్లాలోనే కలకలం రేపింది. హత్య జరిగిన రోజు నుండే రెండు రోజుల పాటు పస్ర సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి రంగంలోకి దిగారు. పోలీసు సిబ్బంది గ్రామాల్లో కూపీ లాగారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి కాటాపురం క్రాస్‌రోడ్డు గంగారం పెట్రోల్‌బంక్ వరకు గల సాంకేతిక పరిజ్ఞానంతో పసిగట్టగలిగారు. ఆ దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టారు.







రెండు రోజుల పాటు ఎంతో కృషి చేయగా దుండగుల ఆచూకి కనిపెట్టారు. ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. హత్య దారితీసిన కారణాలను వెల్లడించినట్లు ములుగు డీఎస్పీ రవీందర్ తెలిపారు. తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రొయ్యూరు గ్రామానికి చెందిన ఆకుదారి రామయ్య, పగిడి జంపయ్య అనే ఇద్దరు వ్యక్తులు పోలీసుల ఎదుట విలేకర్ల సమావేశంలో విషయాలను వెల్లడించారు. గత కొంతకాలంగా చిన్నబోయినపల్లికు చెందిన రధం సుజాత అంగన్‌వాడీ టీచర్ పరిచయం అయింది. కాటాపురం అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహించిన అనంతరం తిరుగు ప్రయాణంలో బస్సు మిస్ అయితే తమకు ఫోన్ చేసి రమ్మని పిలిచేదని అన్నారు. ఈ క్రమంలో బైక్‌పై వచ్చి ఆమెను తీసుకుని వెళ్ళేదని తెలిపారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్యన పరిచయం ఏర్పడింది. ఈ నెల 14న అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించడం జరిగిందని, తిరిగి రావడానికి బస్సు లేదని ఫోన్ చేయగా తాము వచ్చినట్లు తెలిపారు. బైక్‌పై తీసుకుని తాడ్వాయి సమీపంలోకి నీళ్ళ వద్దకు వచ్చాము, నీతో రహస్యంగా మాట్లాడే పని ఉందని, ప్రధాన రోడ్డు నుంచి 200ల అడుగుల దూరం అడవిలోకి వెళ్ళాం, వాగులోకి వెళ్ళిన తరువాత ఇద్దరు మాట్లాడుకుంటున్న క్రమంలో మాటా మాటా పెరిగే ఘర్షణకు దారి తీసింది. ఇద్దరు వ్యక్తులు ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టి మెడపై గల చున్నితో ఉరిపెట్టి హత్య చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆమె వెంట ఉన్న బ్యాగ్, ఆమె మొబైల్ ఫోన్ చెత్తలో పడేసి, బ్యాగును వాగులో గల నీళ్ళ గుంటలో పడేశామని, ఆచూకీ లభించకుండా తప్పించుకున్నామని నిందితులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు పసిగట్టి నిందితులను పట్టుకున్నారు. తాము చేసిన నేరాన్ని అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై చింతానారాయణ, సిబ్బంది ఆర్మీ రమేష్, పూజారి రమేష్, జాజ సాంబయ్య, తదితరులు తమ సేవలను పోలీసులతో అందించారు.

# స్వశక్తితో యువత ఎదుగాలి : ఎమ్మెల్యే

*ఇనుగుర్తి,మే 17, ప్రభాతవార్త*



యువత కేవలం ప్రభుత్వ రంగంవైపు చూడకుండా,తనకున్న నైపుణ్యాలతో తాను ఎంచుకున్న రంగంలో రాణించి స్వశక్తితో ఎదుగాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గుగులోతు రాజు,భూక్య రాజు నూతనంగా ఏర్పాటుచేసుకున్న జీమార్ట్ వ్యాపార సముదాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించగా, అనంతరం జీ మార్ట్ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్, బైరు అశోక్,గంజి రాజేందర్‌రెడ్డి,ఎంపిటీసీలు తమ్మడపల్లి రజినీ కుమార్, కదిరే జగన్,చిన్నాల కట్టయ్య,గుజ్జునూరి బాబురావు,గంజి శ్రీనివాస్‌రెడ్డి, కొట్టం మహేందర్‌రెడ్డి,చరణ్‌తోపాలు పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సీఎంపీఎఫ్ రుణాల కోసం
# కార్మికుల ఎదురుచూపు

*భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త*

సీఎంపీఎఫ్ రుణాల కోసం సింగరేణి కార్మికులు గత కొంత కాలంగా ధరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారని ఐఎన్‌టియుసి నాయకులు వాపోతున్నారు. గత సంవత్సర కాలంగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న కార్మికులు రుణాల కోసం ధరఖాస్తు చేసుకోగా మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. లోన్ కోసం ధరఖాస్తు చేసుకున్న కార్మికులు వారి పిల్లల పెళ్ళిళ్ళ, ఉన్నత చదువుల కోసం రుణం కోసం వేచి చూస్తున్నారు. రుణాల జాప్యం విషయంలో ఇప్పటికే ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ జనక్‌ప్రసాద్ అధికారులతో చర్చించగా సానుకూలంగా స్పందించినప్పటికి నేటి వరకు రుణాలు మంజూరు కావటం లేదన్నారు. ఇప్పటికైనా సీఎంపీఎఫ్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయకులు రఘుపతిరెడ్డి, గడిపె చక్రపాణి, ఎండి అలీం, కొలిపాక నర్సింగరావు, రత్నం సమ్మిరెడ్డి తదితరులు కోరారు..

# I, 5వ తరగతిలో విద్యార్థుల ప్రవేశముల కొరకు దరఖాస్తు ఆహ్వానం

*జనగామ టౌన్, మే 17 ప్రభాతవార్త :*

2024-25సంవత్సరానికి గాను జనగామ జిల్లాలోని షెడ్యూల్ కులాలకుచెందిన విద్యార్థిని విద్యార్థులు 1వ తరగతికి, 5వ తరగతిలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రవేశముల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఈనెల 19నుంచి ప్రారంభమవుతుందని, ఆఖరు తేదీ జూన్ 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు ఉంటుందన్నారు. జనగామ జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్టేషన్‌ఘన్‌పూర్ (డే స్కాలర్, రెసిడెన్షియల్) సెయింట్ థామస్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం శివునిపల్లి, పాలకుర్తి (డేస్కాలర్) సిద్ధార్థ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం, కడవెండి (డేస్కాలర్) జాన్ బ్రిటో హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం, నిడిగొండ(డే స్కాలర్, రెసిడెన్షియల్) సెయింట్ పీటర్ ఫౌండేషన్ హైస్కూల్ ఇంగ్లీష్‌మీడియం ఉన్నాయన్నారు. ఒక కుటుంబంలో ఒక విద్యార్థిని విద్యార్థికి మాత్రమే ఈ పథకం కింద అర్హులు అని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి రూ.1,50,000, పట్టణ ప్రాంతాలకు చెందిన వారికి రూ.2,00,000 మించరాదని, దరఖాస్తుతో పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, 1వ తరగతికి విద్యార్థులు 1 జూన్, 2018నుంచి 31 మే, 2019మధ్య జన్మించి ఉండాలెనని, 5వ తరగతికి విద్యార్థులు 1జూన్, 2014నుంచి 31 మే, 2015మధ్య జన్మించి ఉండవలెనని తెలిపారు. అలాగే రేషన్‌కార్డు, ఆధార్‌కార్డ్ జిరాక్స్ కాపీ, మీసేవా ద్వారా జారీచేయబడిన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు సైజ్ కలర్ ఫోటోలు-3, పాఠశాల నుంచి గత సంవత్సర మార్కుల జాబితా జిరాక్స్ కాపీ జతచేయవలెనని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ జనగామ జిల్లా కార్యాలయం నుంచి దరఖాస్తు ఫారం పొంది పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం, ఫస్ట్‌ఫ్లోర్-యఫ్ 25 కలెక్టర్ జనగామ జిల్లాకు జూన్ 7వ తేదీ సాయంత్రం 4గంటల లోపు సమర్పించాలని తెలిపారు.

# గంజాయి నిందితుడి కోసం పోలీసుల గాలింపు

*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండలం మల్లిగడ్డ గ్రామంలో గత 15 రోజుల క్రితం పట్టుబడ్డ గంజాయి నిందితుడు చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి పరారు కాగా పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన దాసరి రత్న విలాస్ అనే యువకుడు గత కొద్ది రోజుల నుంచి పలు గ్రామాల్లో గంజాయిని రవాణా చేస్తున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు అతని కోసం సోదాలు చేపట్టగా, మల్లిగడ్డ గ్రామంలో 15 రోజుల క్రితం పోలీసులకు చిక్కాడు. విచారణ నిమిత్తం చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఉంచగా, మల మూత్ర విసర్జన నిమిత్తం రాత్రి బయటకు వెళ్లి అక్కడి నుంచి స్టేషన్ గోడ దూకి పరారయ్యాడు. నిందితుడు పరారు కాగా, నిందితుని కోసం పోలీసులు గాలింపు చర్యలను చేపడుతున్నారు. యువకులను విచారించగా, రత్న విలాస్ ముంబైకి పరారైనట్లు తెలిసింది. నిందితుడి కోసం పోలీసులు ముంబైకి కూడా వెళ్లినట్లు తెలిసింది.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్**

*చందుర్తి, ప్రభాతవార్త.*

ఉరుములు, మెరుపులు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా చందుర్తి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వర్షం పడుతున్న సమయంలో రైతులు, ఎవరూ కూడా చెట్ల కిందకు, బయటకు వెళ్లవద్దని సూచించారు. చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని అన్నారు. గురువారం ఆకస్మాత్తుగా పిడుగులు పడటంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని, వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరూ కూడా బయటకు వెళ్లవద్దని సూచించారు. ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీద పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

# ములుగు జిల్లాలో విరబూస్తున్న విద్యా కుసుమాలు

### ములుగు విద్యాశాఖలో ముందస్తు ప్రణాళిక
### ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
### ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు వినియోగించుకోవాలి
### ములుగు, జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని





*ములుగు, మే 17, ప్రభాతవార్త :*


ములుగు జిల్లాలో విద్యాశాఖ ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తుందనడానికి ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షఫలితాల్లో వచ్చిన రిజల్ట్స్ అందుకు తార్కాణం. ఈ విద్యా సంవత్సరం 2024, 2025 లో ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆధ్వర్యంలో మందస్తుగానే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, అందజేసి విద్యార్థులకు సిఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నా భోజనం వంటి సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులను ప్రభుత్వ గత కొన్నేళ్లుగా ములుగు జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధిస్తు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. ములుగు జిల్లా ఏర్పడినప్పటి నుండి జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో విద్యాశాఖ అధికారులు విద్యావ్యవస్థ పటిష్టానికి పాటుపడుతున్నారు. గతంలో పనిచేసిన జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణినిని సమగ్ర శిక్షా కో ఆర్డినేటర్లు, ఎంఈఓలు, నోడల్ ఆఫీసర్లు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయంతో మెలుగుతూ ములుగు జిల్లాలో విద్యాభివృద్ధికి ఎంతగానో పాటుపడుతున్నారు. విద్యాశాఖ అధికారులు, సమగ్రశిక్ష కోఆర్డినేటర్లు, ఎంఈఓలు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ఇప్పటి వరకు గత మూడేళ్లుగా రాష్ట్ర స్థాయిలో 10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. జిల్లాలోని వివిధ యాజమాన్యాలకు చెందిన పాఠశాలలను నిత్యం పర్యవేక్షిస్తూ వారికి తగిన సలహాలు సూచనలు అందిస్తూ విద్యతో పాటు విద్యేతర అంశాల్లో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7 వేల కోట్ల రూపాయలతో మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలలు, జిల్లాలో సుమారు 120 పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్ఎంసీలను రద్దు చేసి, వాటి స్థానంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి ఎంఓఎంబి లో లేని పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేపడుతున్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారం అన్ని రకాల ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 31,796 మంది విద్యా ర్థులు చదువుతున్నారు. వీరికి ఉచిత పాఠ్య పుస్తకాలు 2,12,534 అవసరం ఉండగా, ఉచిత పాఠ్య పుస్తకాల నోడల్ ఆఫీసర్ అప్పని జయదేవ్ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపగా ఇందులో ద్వి భాష పాఠ్యపుస్తకాలు (పార్ట్1) మరియు ఆంగ్ల మాద్యమ పాఠ్యపుస్తకాలు మరియు ఆంగ్ల మాద్యమ పాఠ్య పుస్తకాలు ముందుగా సరఫరా చేయబడుతాయి. ఇలా ముందుగా సరఫరా చేయాల్సిన పుస్తకాలు 1,72,344 అవసరం కాగా ఇప్పటి వరకు జిల్లాకు 66000 పుస్తకాలు చేరుకున్నాయి. కాగా 1.06,334 పుస్తకాలు రావాల్సి ఉంది. పాఠశాలల ప్రారంభం రోజునే యూనిఫాం పంపిణీ చేస్తామని సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ గుల్లపల్లి సాంబయ్య తెలిపారు. 421 పాఠశాలల్లోని 19,5645 మంది విద్యార్థులకు ఒక జతకు సరిపడా 40,605 మీటర్ల యూనిఫాం క్లాత్ వచ్చిందని వారు తెలిపారు. కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పాఠశాలలకు విద్యార్థులకు సరిపడా యూనిఫాంలు మరియు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ జూన్‌లో పాఠశాలలు పున: ప్రారంభం రోజే పంపిణీ చేయబడుతుందని డీఈఓ జి. పాణిని తెలిపారు.






# బల్దియా జవాన్ల నుంచి క్షమాపణ పత్రం రాయించిన ఎస్ఐ

*పోచమ్మ మైదాన్, మే 17, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ 23వ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న హుస్సేన్, శ్రావణ్ అనే ఇద్దరు బల్దియా జవాన్‌లతో పాటు ట్రాక్టర్ డ్రైవర్ కుమ్మక్కై ఏకంగా ప్రభుత్వానికి చెందిన నెట్‌వర్కు ఓఎఫ్‌సి కేబుల్‌కి సంబంధించిన స్తంభపు ఇనుప పైపులను దొంగచాటుగా పో తనన గర్‌లోని పాత ఇనుప దుకాణ సముదాయంలో సుమారు ఏడువేల రూపాయలకు అమ్ముతుండగా బల్ది యా శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎల గప ంచిన సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ వారి యొక్క ఐడిలను బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే.కాగా ఈ సంఘటన జరిగి 48 గంటలు గడవక ముందే బల్దియా ఉన్నతాధికారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే అంతర్గతంగా స్థానిక డివిజన్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎల్లస్వామి, సూపర్ వైజర్‌తో కలిసి పోచమ్మ మైదాన్‌లోని మున్సిపల్ ఆఫీసులో ఆ ఇరువురితో క్షమాపణ పత్రం రాయించి మళ్లీ విధుల్లోకి తీసుకోవడంపై పరస్పర అంగీకారం కుదిరిందని సమాచారం. ఈ విషయం తెలుసుకున్న సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ కుమార్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ సూపర్‌వైజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఎవరైనా అక్రమాలకు పాల్పడిన లేదా నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని హెచ్చరించారు.

# రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

### తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి
### బిఆర్ఎస్ అధ్యక్షులు నరసింహా నాయక్

*ములుగు, మే 17, ప్రభాతవార్త :*

ఓట్లు, సీట్ల కోసం కాంగ్రేస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని గోవిందరావ ుపేట మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ అన్నారు. ఇటీవల అకాల వర్షాలకు తడిసిన ధాన్యం రాశులను మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతసేపు రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి వర్గ సభ్యులు ప్రతిపక్షాలను దుమ్ము ఎత్తిపోయడమే తప్ప ప్రజా సమస్యలను పరిష్కరిం చడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు.



రైతుల సమస్యలను పరిష్కరించకుండా పక్కదోవ పట్టించడం పరిపాటిగా మారిందని తెలిపారు. యాసంగి పంట ఇప్పటికీ నాలుగు సార్లు వర్షం కురిసి తడిసి రైతులు ఇబ్బందులు పడుతుంటే ఏ ఒక్క మంత్రి కానీ ఎమ్మెల్యే కానీఅపి ఒక్క అధికారి గాని రైతులను పరామర్శించింది లేదని ఆయన ఆవేదన చెందారు. తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఇంత వరకు ఉత్తర్వులు జారీ చేయలేదని, తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని పత్రికల వరకు ఉంటుందని అన్నారు. తేమ శాతం లోను తడిసి రంగు మారిన ధాన్యాయాభూమిలో తేమ వల్ల కాస్తో కూస్తో మొలకెత్తిన ధాన్యం కొనుగోలు విషయంలో నిబంధనలు సడలించినామని చెబుతున్న ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని నరసింహ నాయక్ ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిచిపోవడం ఇళ్ల రేకులు గాలికి కొట్టుకుపోయి ప్రజలు నిరాశ్రయులయ్యారని, ఇంత వరకు వారిని పట్టించుకున్న వారే లేరని ఆయన ఆవేదనం చెందారు. ఈ సందర్భంగా మండల రైతు కమిటీ అధ్యక్షులు సూరినేని రవీందర్, ఎం. సాంబశివరావు, పీఏసీఎస్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ ధరావత్ రాకేష్, ఉపసర్పంచ్ అల్లంనేని హనుమంతరావు, రైతులు జాస్తి శ్రీనివాస్ రావు, ఎల్. రవి, బెల్లి లింగయ్య, లక్ష్మన్, కుశలరావు, వెంకటేశ్, కృష్ణ, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి పొనుగోడు విద్యార్థిని



*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

జాతీయ విద్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పాఠశాల అక్షరాస్యత విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి మండలంలోని పొనుగోడు హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని భూక్య సావిత్రి ఎంపికైంది. మహబూబాబాద్ జిల్లాలోని 61 పాఠశాలల నుండి 124 మంది విద్యార్థులు ఈ ఉత్సవాలకు ఎంపిక కాగా అందులో సావిత్రి కూడా ఒకరు. దేశ ప్రధాని నరేంద్రమోడీ బాల్యంలో విద్యాభ్యాసం చేసిన గుజరాత్ రాష్ట్రంలోని వెర్నాక్యెలర్ పాఠశాలలో అనుభవ పూర్వక అభ్యసన కార్యక్రమంలో జూలై 14 నుండి 20 వరకు జరగనున్న కార్యక్రమాల్లో సావిత్రి పాల్గొంటుందని పాఠశాల హెచ్ఎం రజిత తెలిపారు. ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని సావిత్రిని శుక్రవారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయబృందం శాలువాతో సత్కరించి అభినందించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన దస్పాల్లా హోటల్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్

*సంగెం, మే 17, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి గురువారం రోజున మాదాపూర్ హైటెక్ సిటీలోని దస్పాల్లా హోటల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజిట్ చేసిన సందర్భంలో సీనియర్ జర్నలిస్ట్ (వార్త) రంగరాజు రత్నాకర్ రావు తనయుడు దస్పాల్లా హోటల్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ రంగరాజు కర్తీక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకముగా కలిసి పుష్పగుజ్జము అందజేసి ముఖ్యమంత్రికి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కార్తీక్‌తో పాటు ఉద్యోగస్తులు వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనేజర్‌తో పాటు తోటి ఉద్యోగస్తులను హోటల్ సిబ్బందిని ఆయన అభినందించారు.



# కొలతల ప్రకారం పని చేస్తేనే రూ. 300 వస్తాయి

**-మెంబర్ సెక్రెటరీ రాజారావు**

**-ఉపాధి పనుల పరిశీలన**

*కాటారం, మే 17, ప్రభాతవార్త*



కాటారం మండలం నందు ఉపాధి పనులను పరిశీలించిన మెంబర్ సెక్రెటరీ రాజారావు టెక్నికల్ మెంబర్ అబిద్ ఖాన్ పలు సూచనలు చేశారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాటారం మండలం నందు కొత్తపల్లి గ్రామ పంచాయితీ నందు వాటర్ హార్వెస్టింగ్ పనులను సందర్శించి కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పని చేస్తే 300 రూపాయలు వస్తామని తెలిపారు. అలాగే పని ప్రదేశంలో సౌకర్యాలైన మంచి నీటి సౌకర్యం, నీడ వసతి, మెడికల్ కిట్ మొ.నవి పరిశీలించారు. కాటారం గ్రామ పంచాయితీలో నర్సరీ సందర్శించారు డిమాండ్ ప్రకారం మొక్కలు పెంచాలని అలాగే ఖాళీ బ్యాగుల్లో ప్రైమరీ బెడ్ నందు ఉన్న నారును తీసి బ్యాగులలో నాటించాలని, బెడ్ వారిగా మొక్కల వివరాలు వ్రాసి చిన్న నేమ్ బోర్డ్స్ పెట్టించాలని అలాగే నేమ్ బోర్డ్ నిర్మించాలని ఆదేశించారు. ఇందు వెంట అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి వసుమతి గారు, ఏపిడి మంజుల దేవి, ఎంపీడివో అద్దూరి బాబు, ఏపివో వెంకన్న, ఇంచార్జ్ ఏసి శ్రీనివాస్ టిఏ రవళి పంచాయితీ కార్యదర్శి జోష్న ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## జూన్ 5 లోపు అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తవ్వాలి

**-మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ నరేష్**

*గణపురం, మే 17, ప్రభాతవార్త*



జూన్ 5వ తారీకు లోపు మండలంలోని అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తవ్వాలని మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ నరేష్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శిలు ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి కావాలన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులను పూర్తి చేయాలన్నారు. అన్ని పాఠశాలలకు 25% అడ్వాన్స్ పేమెంట్ ఇవ్వడం జరిగిందనాన్నరు. పాఠశాల హెడ్మాస్టర్ పీవో లీడర్ల సహకారంతో పనులను పూర్తి చేయాలి అన్నారు. అకాల వర్షాలు కొడుతున్న దృశ్య ఎక్కడ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేబర్ను గ్రామాలలో ఎక్కువ వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. ఎంపీడివో భాస్కర్, పంచాయితీ కార్యదర్శిలు హరిచంద్ర రెడ్డి, విజేందర్, హేమంత్, శ్రీకాంత్, నరేష్, నవీన్, రమేష్, శరత్, రాజు, అజయ్, గౌతమి, సరిత, నాగమణి, దివ్య షఫీ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాలు

**-స్వామి వారిని దర్శించుకుని**

**పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా.తెల్లం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని గోల్డ్‌స్మిత్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీగోవింద మాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవాలకు భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిధిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందలాది మంది భక్తులు శ్రీస్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అనుగోజు నాగభూషణం, కార్యదర్శి ముగడ హరినాథ్, కోశాధికారి ఆలేటి వెంకట నాగేశ్వరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అనుగోజు నర్సింహాచారి, కార్యదర్శి పెద్దోట సత్యనారాయణ, కోశాధికారి త్రివిక్రమ్, దార్ల బ్రహ్మానందం, ఆరటికట్ల రాము, కేతినేని లలిత, భీమవరపు వెంకట్‌రెడ్డి, గాదె మాధవరెడ్డి, గుంటుపల్లి లక్ష్మీభాయమ్మ, అప్పారి రాము, బొద్దోజు శ్రీను, కే.రాము, కమిటీ సభ్యులు, కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో శ్రీశ్రీశ్రీత్రిదండి దేవానంద రామానుజ జీయర్ స్వామి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శ్రీశ్రీశ్రీత్రిదండి దేవానంద రామానుజ జీయర్ స్వామి ముందుగా ఈయనకు దేవస్థాన అర్చకస్వాములు, దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా ధ్వజపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి, అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్య పరిష్కరించాలి

**-సింగరేణి జీఎంను కలిసి ఏఐటీయూసీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పీకే ఓసీ-2 నందు హిందుస్తాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో కార్మికులు 12 గంటలు శ్రమిస్తే కేవలం 8 గంటలకు కూడా వేతనం సరిగా ఇవ్వడం లేదన్నారు. ప్రశ్నిస్తే వేతనంలో నెలకు రూ.వెయ్యి నుండి రెండు వేలు కోత విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మూడు నెలల క్రితమే హిందుస్తాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల సమ్యలను ఆ కంపెనీ జీఎం సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం స్పందన లేదని ఇంకా వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టి కార్మికుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీనారాయణ, రాంనర్సయ్య, జి.వీ, తోట రమేష్, సురేందర్, అవినాష్, జావీద్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైడే డ్రైడే

*మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు ప్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాంప్రసాద్, నాగజ్యోతి, జ్యోతి, శారధ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ కోచింగ్

*భూపాలపల్లి రూరల్, మే 17, ప్రభాతవార్త*



జయశంకర్ జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ లో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ కోచింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ అయిలీ మారుతి తెలిపారు. ఈ కంప్యూటర్ కోచింగ్ శనివారం రోజు ప్రారంభించడానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి చుట్టుపక్కల ప్రాంతాల యువతీ యువకులు ఈ యొక్క ఉచిత కంప్యూటర్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ మారుతి ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ రోడ్డులో గల 11 కేవీ లైన్‌లలో మరమ్మత్తులు చేస్తున్నామని దాని కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పట్టణంలోని ఐటిడిఏ రోడ్డు, ఆదర్శనగర్, రాజీవ్‌నగర్, సుందరయ్యనగర్ ఏరియాలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని, కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## సీఎంను కలిసిన రాయపర్తి సోషల్ మీడియా కోఆర్డినేటర్: ఉబ్బని నవీన్

*రాయపర్తి, మే 17, ప్రభాతవార్త :*



గురువారం మాదాపూర్ హైదరాబాద్ హోటల్ దస్పాల్లాలో టిపిసిసి సోషల్ మీడియా కో- ఆర్డినేటర్లతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో భాగంగా...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాయపర్తి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు, రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలన్నారు.

## నేడు మండలములోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

*ఎల్కతుర్తి ప్రభాతవార్త:*

ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలకు ఈనెల 18న శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ ఏఈ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఎల్కతుర్తి, కోతులనడుమ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు దృష్ట్యా ఎల్కతుర్తి మండల పరిధిలో దామెర, చింతలపల్లి, ఇందిరానగర్, గోపాలపూర్, బావుపేట్, కోతులనడుమ, వీరనారాయణపూర్, వల్బాపూర్, పెంచికలపేట ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## నాలెడ్జి సెంటర్ డైరెక్టర్‌గా డా.గడ్డం కృష్ణయ్య

*ఎడ్యుకేషన్ కేయూ, మే 17 ప్రభాతవార్త :*



కేయూలోని పవీ నాలెడ్జ్ సెంటర్ డైరెక్టర్‌గా డాక్టర్ గడ్డం కృష్ణను కేయ వీసీ ప్రొ.తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డి నియామకం చేశారు. అలాగే పదవీబాధ్యతలు రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డి నుంచి చేపట్టారు. కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి డా.కృష్ణయ్య కు యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి అభినందనలు తెలిపారు. కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, ఉపాధ్యక్షులు డా.టి.నాగయ్య, డా.సంకినేని వెంకన్న, డా.కరుణాకర్‌రావు, డా.మధుకర్‌రావు, డా.చీకటి శ్రీనివాస్, డా.సత్యనారాయణ, డా.బ్రహ్మయ్య, డా.సూర్యం, డా.విద్యాసాగర్, డా.నరసింహచారి, డా.అమరవేణి, డా.నర్సింహారావు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్‌రూములను పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని లోక్‌సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవరనగ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా సాదారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీకెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఉన్న ఏర్పాట్లను గురించి పరకాల ఏఆర్వో, ఆర్డీవో డా.కే.నారాయణను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 17 ప్రభాతవార్త :*



కేయూ పరిధిలో వివిధ విభాగాలలో వారానికి 16పీరియడ్స్‌తో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి చాంబర్‌లో గత మూడురోజులుగా పార్ట్‌టైం అధ్యాపకులు మెరుపు సమ్మె చేస్తూ గురువారం రాత్రి మహిళా అధ్యాపకులతోపాటు సుమారు 30మంది అధ్యాపకులు చాంబర్‌లోనే నిద్రపోయారు. 2014సంవత్సరానికి ముందు పార్ట్‌టైం అధ్యాపకులను సాధారణంగా కాంట్రాక్టు అధ్యాపకులుగా నియమించే పద్ధతి ఉండేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ అనుమతి లేకుండా యూనివర్శిటీలలో ఎలాంటి నియామకాలు ఉండకూడదని అనామక సర్క్యులర్ జారీచేశారని, అయినప్పటికీ కేయూలో 2017సంవత్సరంలో ఇంజనీరింగ్ విభాగంలో కాంట్రాక్టు అధ్యాపకులుగా అకాడమిక్ కన్సల్టెంట్‌గా నియామకాలు జరిగాయని, ఒక్కో పార్ట్‌టైం అధ్యాపకులు సుమారు 18ఏళ్ల నుంచి పనిచేస్తున్నారని, కేయూ వీసీ తాటికొండ రమేష్ 2021వ సంవత్సరంలో వీసీగా నియమించినప్పుడు నేనుకూడా పార్ట్‌టైం అధ్యాపకుడిగా పనిచేసి వచ్చానని, సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారని, ఇలా మాటలతో మూడు సంవత్సరాల కాలయపాన చేసి మూడురోజుల క్రితం అఫిడవిట్ తీసుకొస్తే కన్వర్షన్ చేస్తానని మాట ఇచ్చి పరిపాలన భవనానికి రాకుండా కాలం వెళ్లదీసే ప్రయత్నం చేస్తున్నారని పార్ట్‌టైం అధ్యాపకులు ఆందోళన చేస్తున్నారు. అలాగే రిజిస్ట్రార్ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లతో మేము పార్ట్‌టైం నుంచి కాంట్రాక్టు అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేయలేమని అబద్దాలు చెప్పిస్తున్నారన్నారు. వీసీ, రిజిస్ట్రార్ సహాయక రిజిస్ట్రార్ ఒకే దగ్గర కూర్చొని గతంలోజరిగిన ప్రాక్టిసును ఆధారంగా చేసుకొని తమకు ఆర్డర్లు ఇవ్వాలని పార్ట్‌టైం అధ్యాపకులు డిమాండ్ చేస్తున్నారు. సహకరించని అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో డా.భాగ్యమ్మ, డా.వినోద, డా.దేవోజీనాయక్, డా.నరేందర్‌నాయక్, డా.లక్ష్మీనారయణ, డా.సుధీర్, డా.మాధవి, డా.సృజన, వాణి, కళ్యాణిప్రియ, డా.శ్రీనివాస్, మౌనిక, సుజాత, రజని, జోష్ణ, రజిత, హరికుమార్, విజయ, కవిత, కిరణ్, శ్యామ సుందరచారితోపాటు వందమంది పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజునాయక్‌ను గెలిపించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 17 ప్రభాతవార్త :*

కేయూ ఎస్‌డీఎల్‌సీఈ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాల మద్దతు వరంగల్, కమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విద్యారంగ సమస్యల, నిరుద్యోగుల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ప్రధాన ఎజెండాగా పాలకవర్గాలపై ప్రశ్నించే గొంతుకగా అనేక విద్యార్థి ఉద్యమాలు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట నేపథ్యం కలిగిన కేయూ విద్యార్థి ఉద్యమనేత విద్యావంతుడైన రాజునాయక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా వస్తున్నట్లు తనను ఆశీర్వదించాలని తెలిపారు. కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, పీడీఎస్‌యు మాజీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు విజయ్‌కన్నా, తెలంగాణ గ్రాడ్యుయేట్ వేదిక కన్వీనర్ వెంకటేశ్వర్లు, యూనివర్శిటీ గిరిజన శక్తి ఇన్‌చార్జి బానోతు దేవేందర్, బహుజన దళిత సంఘం భూపాలపల్లిజిల్లా అధ్యక్షులు నేరెళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త

## డిపోల్లో ఆర్టీసీ ఉద్యోగుల సంబరాలు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*




లక్షే లక్ష్య కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలలో అత్యధిక ఆదాయం 2423 కోట్లు వచ్చిన సందర్భంగా ఆర్టిసి ఉద్యోగులకు మిఠాయిలు పంపిణి చేయాలని ఆర్టీసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ టూ డిపో, హనుమకొండ డిపోల్లో డిపో మేనేజర్ జి.సురేష్,



హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్‌సింగ్‌ల ఆధ్వర్యంలో ఆర్టీసి ఉద్యోగులకు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిపో మేనేజర్లు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి ఆదాయం తీసుకొచ్చి డిపోకు మంచి పేరు తేవాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ అమల, ఎస్‌టిఐ ఏపికుమార్, ఏడీసీలు కంట్రోలర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బందితో పాటు గ్యారేజ్ సిబ్బంది, హనుకొండ డిపోలో మెకానికల్ సూపర్‌వైజర్ వి.చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివాసరావు, జన్నయ్య, శ్రీధర్, అలీ, డీఐ సురేందర్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి టిడిపి మద్దతు

### టిడిపి వరంగల్ పార్లమెంట్ కమిటి పిలుపు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ కమిటీ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని ఎన్డీఏ కూటమిలో భాగమైన తెలుగుశం పార్టీ ఆంధ్రలో అధికారం రావడం ఖాయం, తెలంగాణలో సైతం ఈ మధ్యనే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు గెలవడమే కాకుండా కేంద్రంలో సైతం మూడోసారి ఎన్డీఏ కూటమినే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నదని. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ఎన్డీఏ కూటమి మరింత బలపడవలసిన అవసరం ఎంతైనా ఉందని కావున నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గంలో పట్టభద్రులైన ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీ గెలిపించవలసిందిగా తెలుగుదేశం పార్టీ కోరుతున్నదని అందుకని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పనిచేస్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని ఈ కార్యక్రమంలో హెచ్ సాంబయ్య, ఎం.జనార్ధన్‌రావు, పి.శ్రీనివాస్, నీలం పరుశురావులు, కే.రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పున: ప్రారంభానికి ముందే మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం**

*వరంగల్ కలెక్టరేట్, మే 17, ప్రభాతవార్త :*




పాఠశాలల పున:ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మండల సమాఖ్యలచే ఏకరూప దుస్తుల తయారీ చేయించి వచ్చే జూన్ 10లోగా విద్యార్థులకు అందించే చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం




హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ..లోక్ సభ ఎన్నికల పోలింగ్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్‌లు, ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పున:ప్రారంభించాలని, మే చిరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్గా తహశీల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడీఏ వెంకటేశ్వరరావు

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని ఫర్టిలైజర్ షాపులను ఆలేరు ఏడీఏ బి.వెంకటేశ్వర్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ.. కొన్ని డీలర్ షాపులలో విత్తనాలు అందుబాటులోకి వస్తాయని, అదేవిధంగా రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు. లైసెన్సు ఉన్న డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, పంట కోతలు పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. తక్కువ ఖరీదు ఉన్న లూజ్ విత్తనాలను కొనవద్దని, అంతేకాకుండా విత్తనాల సంచి వెనకాల డేట్ ఆఫ్ ప్యాకింగ్, వాలిడిటీ డేట్స్ కూడా రైతులు సరిచూసుకోవాలని చెప్పారు. అదేవిధంగా రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలు పిఏస్ఎస్ గుండాలలోకి మరో రెండు రోజులలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైతులు తమ భూసారం పెంచుకోవడానికి పచ్చి రొట్టె ఎరువులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. దీనివలన నేలకు నీటిని పోషకాలను నిలుపుకున్న శక్తి పెరుగుతుందని, నేల గుల్లబారి గాలి ప్రసారం పెరగడంతో పాటు మురుగునీటి వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. జీలుగు



విత్తనాలు 30 కేజీల బ్యాగు రూ.2790 ఉండగా సబ్సిడీ రూ.1674 పోగా మిగిలిన రూ.1116లకి లభిస్తుందన్నారు.. ఇది రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షంతో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలకు ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని అన్నారు. వాతావరణ శాఖ వర్షాభావము ఉందని తెలిపిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనుగోలు వేగవంతం చేయకుండా నిర్లక్ష్యం చేసినట్లు తెలిపారు. వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని సత్తయ్య, గోనే జహంగీర్, రాసాల ఎల్లేష్ యాదవ్, నాయకులు భూక్య రవీందర్ నాయక్, భాస్కర్ నాయక్, మేకల బాలకృష్ణ, గుండా భాస్కర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గుడ్డేటి ఎలెందర్ కుమారుడు గుడ్డేటి దీక్షిత్(6) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యేల్లంల సంజీవరెడ్డి పరామిర్శంచి ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.5వేలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి నా వంతు సహాయంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎల్లావెలాల అండగా ఉంటుందని తెలిపారు. ఆ కుటుంబానికి ఆరు గ్యారెంటీలను అందే విధంగా చూసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఉపేందర్ రెడ్డి, చాడ శశిధర్ రెడ్డి, బొడిగే భిక్షపతి, పంజల పెంటయ్య, ఏకు సంతోష్ రెడ్డి, కొప్పుల మల్లారెడ్డి, నర్సి రెడ్డి, భిక్షపతి, పంగ్గారెక్క చిరంజీవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# స్ట్రాంగ్ రూంలను తనిఖీలు చేసిన ఏఆర్ఓ

*వరంగల్ కలెక్టరేట్, మే 17, ప్రభాతవార్త :*



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని లోక్‌సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను ఏఆర్ఓ/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం తనిఖీ చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 106- వరంగల్ (తూర్పు) శాషనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా సాధారణ తనిఖీలలో భాగంగా ఏఆర్ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇక్బాల్ ఆర్ఐ జలపతి రెడ్డి భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

*ఆలేరు ప్రభాతవార్త:*



భువనగిరి పార్లమెంట్ ఎన్నిక ల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజ ారిటీతో గెలుపొందుతారని మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి. బాబా అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో మైనార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి బియ్యం సాయం చేసిన రేగు సిద్ధులు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల బొల్లం రామయ్య మరణించగా ఆ కుటుంబానికి శుక్రవారం రేగు సిద్ధు లు 50 కిలోల బియ్యం అంద జేసారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల కృష్ణ, చింతల కోటయ్య, దాసు, గుర్రం శ్రవణ్, గజ్జల రాజు, సిరి పంగ మ ే వాష్, లక్ష్మీ నారాయణ, నాగరాజు, పోచయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగు సిద్ధులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. గ్రామ పెద్దలు అభినందించారు.

# నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా వ్యవసాయాధికారి బత్తిని శ్రీనివాస్



**చొప్పదండి ప్రభాతవార్త:** ఎరువుల దుకాణాలలో రైతులకు నకిలి విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయశాఖాధికారి బత్తిని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని పలు విత్తనాల, ఎరువుల దుకాణాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా డీలర్లు నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టార్లు, విత్తనాల స్టాకు, ఎరువుల స్టాకు స్వయంగా తనికి చేశారు. కాలం చెల్లిన పెస్టిసైడ్స్ లను కాని ఇతర మందులను కాని రైతులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను, నాణ్యమైన ఎరువులను అందించాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించవద్దని అన్నారు. అన్నిరకాల ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** అకాల వర్షాలు రైతన్నలకు ఆందోళన కలిగిస్తూ తీవ్ర నష్టం చేస్తున్నాయి. గురువారం సాయంత్రం గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు వేసిన దాన్యం కుప్పలు వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని గుంజపడుగు, గంగాపూర్, చిల్వాకోడూర్ తదితర గ్రామాల్లో కురిసిన వర్షానికి వరి దాన్యం పూర్తిగా తడిశాయి. వరి ధాన్యం కుప్పలపై రైతులు టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచినప్పటికీ భారీ వర్షానికి వరి దాన్యపు కుప్పల చుట్టూ నీరు చేరి వరి దాన్యం పూర్తిగా తడిసింది. అంతే కాకుండా తూకం వేసిన వరి దాన్యం బస్తాలు సైతం వర్షానికి తడిసి ముద్దయ్యాయి. అకాల వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమకు భారీగా నష్టం వాటిల్లుతుందని, కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం కొనుగోల్లలో జాప్యం జరుగుతూ ఉండడమే కాకుండా అకాల వర్షాలతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తడిసిన వరిదాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

- జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు



**చందుర్తి, ప్రభాతవార్త:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ అధికారి (డిసిఓ) బుద్ధ నాయుడు అన్నారు. చందుర్తి, రుద్రంగి మండలాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలంలో ఇప్పటి వరకు 90వేల 553 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని అన్నారు. ఇందులో 78వేల 478 క్వింటాళ్ల ధాన్యాన్ని రైస్ మిల్లకు తరలించడం జరిగిందని అన్నారు. లారీల కొరతతో ధాన్యం తరలింపులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో 202 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 15లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రైతులకు 210 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని అన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సహకార సంఘం సిఈవో ఎగ మామిడి గంగారెడ్డి పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించాలని పంచాయతీ ఎదుట నిరసన

- మాజీ వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ కార్యాలయం ఎదుట బైఠాయింపు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన బిల్లులు చెల్లించాలని కోరుతూ గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ ఏనుగు కేశవ రావుతోపాటు వార్డు సభ్యులు కలిసి కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు కోళ్లమద్ది గ్రామానికి చాలా పనులు చేశానని, గత ఐదు సంవత్సరాల నుంచి తాను చేసిన పనులకు డబ్బులు ఇవ్వడం లేదని, తాను చేసిన పనులు గ్రామానికి 8లక్షల రూపాయలు అభివృద్ధి పనులను తన సొంత ఖర్చులతో చేయించినట్లు తెలిపారు. ఇంకుడు గుంతలకు మూడు లక్షల రూపాయలు, ఈజిఎస్ ద్వారా నూతన గ్రామ పంచాయతీ నిర్మించడానికి 20లక్షల రూపాయలు ఖర్చు అయినట్లు వివరించారు. రైతులకు పొలాలకు వెళ్లడానికి గ్రామంలో ట్రాక్టర్ యాజమానులతో కలిసి రోడ్డు వేయించానని, వారికి కూడా ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని, ట్రాక్టర్ యాజమానులు రోజు నా ఇంటి ముందు వచ్చి డబ్బులు ఇవ్వాలని కూర్చుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లకు ఇచ్చే గౌరవ వేతనాలు కూడా రెండు సంవత్సరాల నుంచి ఇవ్వలేదని, ఇప్పటి వరకు జిల్లాలో బిల్లులు రాక పది మంది సర్పంచ్‌లు ఆత్మ హత్యలు చేసుకున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించాలని కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి చుట్టూ తిరిగిన లాభం లేకుండా ఉందని వాపోయారు. ప్రభుత్వం నుంచి డబ్బులు రాగానే బిల్లులు చెల్లిస్తామని అధికారులు చెప్పున్నారని వివరించారు. గ్రామాభివృద్ధి ఖర్చు చేసిన డబ్బులు చెల్లించలేక వాటికి నెల నెల అయ్యే వడ్డీ కట్టలేక పలు అవస్థలు పడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులను చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌తోపాటు మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 7లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జూన్ 7లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 7తో ముగుస్తుందని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర తెలిపారు. లాటరీ పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. జూన్ 11న లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడుతుందని, జూన్ 1, 2017వ తేదీ నుంచి 2019 మే 31వ తేదీ మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులని, ఒక కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత ఉంటుందని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం పెద్దపల్లి నందు ఫోన్ నెంబర్ 9010136407, 9908261045నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్‌ను

# అభినందించిన ముఖ్యమంత్రి



**భీమారం,ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని భీమారం మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బూరం అరుణ్ హైదరాబాద్‌లోని దస్ పల్లా హోటల్లో గురువారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం జరిగింది. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లాలోని సోషల్ మీడియా సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. సమావేశం అనంతరం జిల్లాలోని సోషల్ వారియర్స్ ముఖ్యమంత్రిని కలిసినట్లు చెప్పారు. సోషల్ మీడియా వారియర్స్ బాగా పనిచేశారని ఇక ముందు కూడా అదే ఉత్సాహంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు.

# రక్తపోటును నియంత్రించుకోవడంతో ఎక్కువ కాలం జీవించవచ్చు

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రక్తపోటును నియంత్రించుకోవడంతో ఎక్కువ కాలం జీవించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రపంచ రక్త పోటు దినోత్సవం సందర్భంగా యుపిహెచ్‌సి పెద్దపల్లి కమాన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ 30 సంవత్సరాల వయస్సు దాటిన వాళ్లు అందరూ రక్త పోటు పరీక్షలను క్రమంగా చేయించుకోవాలని, రక్తపోటు నివారణ అయిన వారికి ఎన్‌సిడి కార్యక్రమంలో భాగంగా ఉచితంగా మందులను ప్రభుత్వం అందిస్తుందని, ఒకసారి రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయితే జీవితాంతం ఈ మందులను వాడుతూ రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు, ఆశా వర్కర్లు, తదితరులున్నారు.

## మే 24 నుంచి జూన్ 3 వరకు

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ 3 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగతాయని, ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 3196 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 2314 మొత్తం 5510 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు, జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, డిఈ టిఎస్ఎన్‌పిడిసిఎల్ రవి, సంబంధిత అధికారులున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి, గ్రామాలలో త్రాగునీటి సమస్య అంశాలపై అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడివోలు, తాశిల్దార్లు, ఎంపీఓలు, పంచాయితీ సెక్రటరీలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఏంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జూన్ 12 వ తేదిన పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్ మొదటి వారంలోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులు నిఘూ పెంచాలని నాణ్యమైన మెటీరియల్ వాడుతూ పనులను పూర్తి చేయాలని మెటీరియల్ కొనుగోలు, లేబర్ ఖర్చులు, తదితర వివరాలకు సంబంధించిన రిజిస్టర్ మైంటైన్ చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో పనులు జరిగిన తరువాత మాత్రమే కాంట్రాక్టర్‌కు డబ్బు అందించాలని మహిళా సమైక్య నాయకులతో డబ్బు విడుదల గురించి తీర్మానం చేసి కాంట్రాక్టర్ కు డబ్బును చెక్కు రూపంలో అందించాలని కాంట్రాక్టర్ ద్వారా సంతకాలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో జరిగే పనులకు ఇసుకను సమకూర్చడానికి సంబంధిత పంచాయితీ రాజ్ అధికారులతో అంచనాలు తీసుకుని కలెక్టర్ కు నివేదిక పంపితే సంబందిత తాసిల్దార్ల కు ఆదేశాలిచ్చి ఇసుకను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రతి మండలాల పరిధిలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి ఆ పాఠశాలలను అందంగా తయారు చేసి ఒక మోడల్ పాఠశాలలను అందంగా తయారు చేసి ఒక మోడల్ పాఠశాల ఫోటోను, పనులు పూర్తయిన తర్వాత తీసిన ఫోటోలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**-గ్రామాలలో త్రాగు నీరు సమస్య తలెత్తకుండా చర్యలు..**

పంచాయితీ సెక్రటరీలు గ్రామాలో తిరుగుతూ త్రాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామాలలో త్రాగునీటి సమస్యను పూర్తి స్థాయిలో నివారించాలని అధికారులను ఆదేశించారు.

**-గ్రామ పంచాయితీల్లో ఏర్పాటు చేసిన డపింగ్ యార్డులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలి..జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..**

గ్రామాల్లో పారిశుధ్యాన్ని పెంపోందించేందుకు గ్రామ పంచాయితీల్లో నిర్మించిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని



వాడుకలోకి తీసుకొచ్చి, ఇంటింటి నుండి సేకిరించిన తడి, పొడి చెత్తతో వర్మికంపోస్టు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డులలో వర్మి కంపోస్టు తయారు చేసి వ్యర్థాల నుండి ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయితీ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆరుబయట వ్యర్థాలు వేయడం, చెత్తను కాల్చడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆయన సూచించారు. ఆరు బయట వ్యర్థాలు వేస్తే జరిమానా విధించాలని ఆయన హెచ్చరించారు. ఆరుబయట వ్యర్థాలు వేయడం వల్ల దోమలు వ్యాప్తి జరిగి అంటు వ్యాధులు ప్రబలే అవకాశా లున్నాయని, అందువల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురుగునీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి నిల్వలు లేకుండా చేయడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా ఎత్తు పెంచాలని అన్నారు. దోమలు వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. స్మశాన వాటిలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలిగించి పరిశుభ్రం చేయాలని, స్మశాన వాటికలో విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వైకుంఠ దామాల్లో చెట్లు నాటాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలను సంరక్షించాలని, సకాలంలో నీరందించాలని తెలిపారు. డంపింగ్ యార్డులు లేని గ్రామాలలో అంచనాలు తయారు చేసి నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 4 నుండి5 రోజులలో ప్రత్యేక టీం జిల్లాలో పర్యటనకు వస్తున్నారని తెలిపారు. వచ్చే శుక్రవారం, అమ్మ ఆదర్శ పాఠశాలలు, త్రాగు నీరు, డంపింగ్ యార్డు లాంటి అంశాలపై సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని పురోగతి కనిపించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికాఇ నారాయణ్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎపివోలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాల ప్రక్రియ షురూ

*బయ్యారం,మే17,ప్రభాతవార్త*



రాష్ట్రంలో 2024-25విద్యా సంవత్సరానికి గాను జూనియర్ కాలేజిల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఇంటర్ బోర్డు అధికారులు షెడ్యులు విడుదల చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందకాల కోటేష్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 9నుండి ఫస్ట్ ఫెజ్ ధరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ నెల 31వరకు ధర ఖాస్తులకు చివరితేదిగా పెర్కొన్నారు. తరగతులు జూన్ 1 నుండి ప్రారంభ మవు తాయని జూన్ 30న మొదటి విడత ప్రవేశాల ముగింపు ఉంటుంద న్నారు. కళాశాలల్లో విద్యార్ధిని విద్యార్థులకు మొదటి సంవత్స రానికి ఎంపిసి, బైపిసి, సీఈసి, హెచ్ఈసి గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలుగు, ఆంగ్లం మాద్యమంలో విద్యాబోధనతో పాటు ఒక్కొ గ్రూప్‌లో 40సీట్ల లభ్యత ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో చేరితె విద్యార్థులకు పలు ప్రయోజనాలు ఉన్నాయని ఉచిత ప్రవేశం, విద్య, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనాలు, విశాలమైన క్రీడాప్రాంగాణంతో పాటు లైబ్రరీ సౌకర్యం కలదన్నారు. కళాశాలలకు నేరుగా వచ్చి ప్రవేశాల ధరఖాస్తులు సమర్పించవచ్చని లేదా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చని అర్హత గల విద్యార్ధిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# స్కూల్ యూనిఫాం దుస్తులు సకాలంలో అందించాలి

### -అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*రఘునాథపల్లి, మే 17 ప్రభాతవార్త :*



సకాలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం దుస్తులు అందించాలని స్థానికసంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం బానా జీపేటను సందర్శించి స్వశక్తి మహిళల స్కూల్ యూనిఫాం కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగులప్పతో కలిసి సందర్శించి పరిశీలించఆరు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోచదివే విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న యూనిఫాం దుస్తులు సకాలంలో కుట్టించి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షాలు, అన్నదాత ఆగమాగం

మొదటి పేజి తరువాయి :

చేతికందిన పచ్చని పంటను చూసి సంబరపడాల్లో అకాల వడగండ్ల వర్షంతో పంట నాషనం అవుతుంటే దిక్కుతోచని స్థితిలో రైతులు బిక్కు బిక్కుమంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభం కావడం, అకాల వర్షాలతో కష్టాలు తప్పడం లేదు. వరి కుప్పల క్రింద నీళ్ల చేరి వరి ధాన్యం బురదలో కూరుకుపోవడంతో తమ కళ్ల ముందే పంట నేలపాలవుతుండటంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో వృక్షాలు, విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. గ్రామాల్లో ఇండ్ల పైకప్పులు ఎగిరిపోతుండటంతో అన్నదాతలు ఆందోళన



వ్యక్తం చేస్తున్నారు.వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి, ఈ ఏడు దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక తల్లడిల్లుతున్న తరుణంలోనే కాస్తో, కూస్తో వరి ధాన్యం పంట మొక్కజొన్న పంటలపై రైతులు ఆశలు పెంచుకున్నారు. కాగా వరుణుడు కన్నెర్రజేయగా ధాన్యం మొక్కజొన్నలు కళ్లాల్లోనే తడుస్తుండటంతో ఆరుకాలం కష్టించి పెట్టుబడులు పెట్టి పండించిన ధాన్యం తమ కళ్ల ముందే తడిచి ముద్దవుతుండటంతో అన్నదాతలు ఆక్రందనలు వెలిబుచ్చుతున్నారు. మెట్టపంటలతో నష్టపోయిన రైతాంగం ఈ అకాల



వడగండ్ల వర్షాలకు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నామని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవలనే తడిచిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని ప్రకటించిన విషయం విధీతమే. తడిచిన ధాన్యాన్ని తరుగు లేకుండా గిట్టుబాటు ధర కల్పించాలని వరి చేళ్లలో నష్టపోయిన వరిపంటకు మొక్కజొన్న పంటకు పంట నష్టపరిహారం చెల్లించాలని రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నారు.





# అకాల వర్షంతో తడిసిన వరి దాన్యం

*నడికూడ,ప్రభాతవార్త:*



అకాల వర్షాలకు కల్లాలో,రోడ్ల మీద ఆరబోసిన వరి దాన్యం,మక్కలు తడిసిపోతున్నాయి.నడికూడ మండల పరిదిలో గతేడాది కంటే ఈ సారి వరి పంటలు తక్కువగా వేసినా నీళ్లు లేక చాలా వరకు పంటలు ఎండిపోయినట్లుగా రైతులు చెబుతున్నారు.మండల పరిదిలో ఇప్పటి వరకు దాదాపుగా వరి దాన్యం సాగానికి పైగా కొతలు అయి కొనుగోల్లు జరగగా ఇంకా కొంత మంది రైతుల దాన్యం కల్లాల్లో .పంట పండిన తర్వాత వడ్లు అమ్ముకునే చివరి దశలో ఈ అకాల వర్షం కురియడం రైతులు ఆగమాగం అవుతున్నారు.ఇప్పటికే పంటలు పండక సరైన దిగుబడి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.దీనికి తోడు ఈ అకాల వర్షం రైతులను మరింత కుంగదీస్తుంది.

# రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి హాస్పిటల్ నిర్మాణ పనులు పరిశీలన

**- ఎంజిఎంలోని క్యాజువాలిటీ, పిడియాట్రిక్, కెఎంసిలోని పిఎంఎస్ఎస్‌వై ఆసుపత్రి సందర్శన**

**- కమిషనర్ ఆర్ వి. కర్ణన్, జాయింట్ కమీషనర్, కలెక్టర్ ప్రావీణ్యలతో కలసి హాస్పిటల్ నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష**

*వరంగల్ కలెక్టరేట్, మే 17, (ప్రభాతవార్త) :*

వరంగల్ సెంట్రల్ జైల్ స్థలంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ



సంక్షేమ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో, ఆశాఖ కమిషనర్, టిఎస్ఎంఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ వి. కర్ణన్, జాయింట్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి, కలెక్టర్ పి. ప్రావీణ్యలతో కలసి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల ప్రగతిని అధికారులతో సమీక్షించారు. నగరంలోని ఎం.జి.ఎం, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ టిబి



ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న విభాగాలు, ఉపస్థితిలో ఉన్న ఈక్విప్మెంట్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోకి మార్పు చేసి విభాగాలు తదితర అంశాలను ఆయా ఆసుపత్రుల పర్యవేక్షకులతో వారు కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చొంగ్తో అధికారులతో కలిసి కొనసాగుతున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. అనంతరం వారు ఎంజిఎం ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, పిడియాట్రిక్ విభాగాలను, కెఎంసిలోని పిఎంఎస్ఎస్‌వై ఆసుపత్రి క్యాథ్ ల్యాబ్, డయాలిసిస్ విభాగాలను సందర్శించి ఎక్విప్మెంట్, అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ ఈ నాగేంద్ర, ఈఈ జితేందర్ రెడ్డి టిఎస్ఎంఐడిసి ఎస్ ఈ దేవేందర్, ఎంజిఎం, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ సికె ఎం ప్రసూతి ఆసుపత్రి, హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ టిబి ఆసుపత్రుల పర్యవేక్షకులు చంద్రశేఖర్, నిర్మల, విజయలక్ష్మి, శ్రవణ్, గిరిధర్, సికెఎం ప్రిన్సిపల్ మోహన్ దాస్, వైస్ ప్రిన్సిపల్ రాం కుమార్ రెడ్డి, క ఎల్ అండ్ టి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తిచేయాలి

*మొదటి పేజీ తరువాయి :*

శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని దాదాపు ప్రతి పాఠశాలకు కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయాల పనులు గ్రౌండ్ చేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలల్లో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు పెయింటింగ్ వేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల స్కూలు యూనిఫామ్ జిల్లాలకు చేరుతున్నాయన్నారు. జిల్లాలో కుట్టుమిషన్‌లో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా ధరణి పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15వేల ధరఖాస్తులను పరిష్కరించామని, పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి ధరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునఃప్రారంభించాలని మే చివరి నాటికి ధరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో



కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పలిన్లు అందు బాటులో ఉంచాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపా యాలైన టాయిలెట్లు, త్రాగునీరు, తదితర రిపేర్లు పూర్తి చేస్తున్నామని చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో రైస్‌మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్లు లెనిన్‌వత్స‌ల్ టోప్పో, డేవిడ్, ఆర్డివోలు అలివేలు, నర్సింహరావు, జెడ్పిసీఈవో నర్మద, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఎస్ఓ మరియన్న, డిఏఓ అభిమన్యుడు, ఆర్అండ్‌బి ఈఈ తానేశ్వర్, డిఈవో రామారావు, సివిల్ సప్లై డియం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతన్నలకు అపార నష్టం

*మల్లార్‌రావు, (ప్రభాతవార్త):*

మండల వ్యాప్తంగా గురువారం రాత్రి, శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికందే సమయానికి మామిడి పూర్తిగా నేలరాలడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. చేతికి అందిన పంట నేలరాలడంతో రాలిన మామిడికాయలకు మార్కెట్లో ధర పలకదని కనీసం పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొనుగోళ్ల కోసం తీసుకొచ్చిన దాన్యం వరదకు కొట్టుకుపోవడంతో ధాన్యాన్ని కాపాడేందుకు కంటి మీద నిద్ర లేకుండా రైతులు కాపలా కాస్తున్న దృశ్యాలు కొనుగోలు కేంద్రాల వద్ద





దర్శనమిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలియన్లు ఏర్పాటు చేశామని చెప్పిన అధికారుల మాటలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఏ ఒక్క కొనుగోలు కేంద్రం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన తార్పాలెం అందుబాటులో లేకపోవడంతో రైతులు తమకు తోచిన విధంగా తమ ధాన్యాన్ని కాపాడుకునేందుకు ఆరాటపడుతున్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు ఆరాటపడుతున్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగులు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## వరంగల్ వార్త

# వర్షానికి రోడ్డుకు నేలకొరిగిన వృక్షం

*వరంగల్ కలెక్టరేట్, మే 17, (ప్రభాతవార్త) :*



వరంగల్ నగరంలోని గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి, ఈదురు గాలులకు భారీ వృక్షం నెలకొరిగింది. వరంగల్‌లోని భద్రకాళీ దేవాలయం వెళ్లే దారిలో భద్రకాళీ తోరణం నుంచి లోపలి వెళ్లే దారిలో వర్షానికి విరిగి రోడ్డుకి అడ్డంగా పడిపోగా వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది, డిఆర్ఎఫ్ బృందం రంగంలోని దిగి వాహనదారులకు పాదాచరులకు ఇబ్బంది తలెత్తకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించారు.

# ఐ.టి.ఐ కళాశాలల్లో 2024 ప్రవేశాలకుదరఖాస్తులు ఆహ్వానం

*వరంగల్ కలెక్టరేట్, మే 17, (ప్రభాతవార్త) :*

జిల్లాలోని ప్రభుత్వ/ ప్రైవేట్ ఐ.టి.ఐ కళాశాలల్లో 2024 సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ జి. సత్రు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కంపూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అస్సిస్టెంట్, స్టెనోగ్రాఫర్ సెక్రెటేరియల్ అస్సిస్టెంట్, వెల్డర్, డ్రాఫ్ట్ మన్ సివిల్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్ కోర్సులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఇందుకు ఎచ్‌టిటిపిఎ://ఐటిఐ. తెలంగాణ.గౌవ్.ఇన్ వెబ్ సైట్ నందు దరఖాస్తు దారులు తమ వ్యక్తిగత మొబైల్ నెంబర్‌తో రిజిష్టర్ చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఇందులో 20 శాతం సీట్లు ఐ.ఎం.సి ఫీజు పేమెంట్ సీట్లు కలవని, అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జి. సత్రు ఆ ప్రకటనలో కోరారు.

# ఎండిన హరితహారం మొక్కలు

*నడికూడ,(ప్రభాతవార్త):*

హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ఎండిపోయి కనపడుతున్నాయి.అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరు వైపులా,రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన చెట్లు కనిపించడం లేదు.రాష్ట్రంలో అటవీ శాతం పెంచాలనే లక్ష్యంలో చెట్ల పెంపకానికి గత ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి నర్సరీలలో మొక్కలు పెంచి మొక్కలు నాటడం జరిగింది.కాని ఆ మొక్కల్లో యాభై శాతం మొక్కలు బతకకపోవడం ప్రత్యక్షంగా చూస్తే అర్థమవుతుంది.నాయకుల బర్త్‌డే సందర్భంగా కూడా మొక్కలు నాటడానికి హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం ఖర్చు పెట్టింది.ప్రతీ గ్రామంలో ట్రాక్టర్,ట్రాలీ,నాటిన మొక్కలకు నీరు పట్టడానికి వాటర్ ట్యాంకర్ గ్రామపంచాయతీ నిదులతో కొనుగోలు చేయడం జరిగింది.మొక్కల సంరక్షణ కోసం మొక్కలకు నీళ్ల పట్టడానికి గ్రామపంచాయతీ ద్వారా జీతం కూడా ఇవ్వడం జరిగింది.కాని గ్రామాల్లో గత పాలకుల నిర్లక్ష్యం మూలానా ప్రభుత్వ లక్ష్యం నీరుగారి ఖర్చు చేసిన ప్రజాధనం వృదా అయిందని పలువురు ఆరోపిస్తున్నారు.నాటిన మొక్కలను సంరక్షణ భాద్యత గ్రామాధికారులు,గ్రామ పాలకులపై ఉన్నా వారి నిర్లక్ష్యంతో మొక్కలు ఎండిపోయినవని పలువురు ఆరోపిస్తున్నారు.



# తడిసిన వరిధాన్యం కొనుగోలుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

**-జడ్పీటీసీ శ్రీనివాసరావు**

*పాలకుర్తి, మే 17 (ప్రభాతవార్త) :* కాంగ్రెస్ ప్రభుత్వం అకాలవర్షాలతో తడిసిన వరిధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్లనే వర్షాలకు ధాన్యం తడిసిందన్నారు. దీంతో రైతాంగాం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొని రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు బోనస్ ఇస్తామని ఎన్నికల వాగ్దానంచేసి ఇప్పుడు బోనస్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని



ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్నా యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా చెల్లించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, అదేవిధంగా రైతుభరోసా చెల్లించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్‌చేశారు.

# నేడు బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం

*రఘునాథపల్లి, మే 17 (ప్రభాతవార్త) :* మండలంలోని కోమల్లలో నేడు(శనివారం) శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంను నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి పెంట క్రిష్ణమూర్తి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11గంటలకు స్వామివారి కళ్యాణం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం వలబోజు వెంకట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలియచేశారు.

# గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ షురూ

*బచ్చన్నపేట, మే 17 (ప్రభాతవార్త) :*



మండలంలోని ఆయా గ్రామాల్లోని పట్టభద్రుల ఓటర్లకు సంబంధించి స్లిప్పులను శుక్రవారం నుంచి ప్రారంభించారు. తహసీల్దార్ విశాలాక్షి ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల బీఎల్‌ఓలు ఉదయం నుంచి ఓటర్‌స్లిప్పుల పంపిణీ ప్రారంభించారు. ఈసందర్భంగా తహసీల్దార్ విశాలాక్షి మాట్లాడుతూ రెండురోజుల్లో స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలన్నారు. ఈనెల 27న పోలింగ్ ఉన్నందున బీఎల్‌ఓలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతీ పట్టభద్రుడికి ఓటరుస్లిప్పు ఇంటికి చేరాలన్నారు. ఏ ఒక్కరూ స్లిప్పు ఇంటికి రాలేదని అనవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఎల్‌ఓలు సుంకోజు రజిత, వస్తం లక్ష్మీ, వినోద, విజయ, రమాదేవి, సంతోష, వనజ, జ్యోతి, బాలమణి, రజని, ఉషా, విజయ, కమల, పద్మ, రాములమ్మ, శ్రీనివాస్, ప్రభాకర్, బాబుగౌడ్, రాజు, కవిత, సిద్దార్థ, ప్రేమలక్ష్మీ, శ్రీనివాస్, రాజు, సునిత, లలిత, శ్యామల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కొన్నెలో అనారోగ్య బాధితులకు ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, మే 17 (ప్రభాతవార్త) :*



మండలంలోని కొన్నె గ్రామంలో మూడు కుటుంబాల అనారోగ్య బాధితులకు చెందిన వారికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, సామాజిక సేవ కార్యకర్త కోడూరి శివకుమార్ ఆర్థికసాయం అందచేశారు. శుక్రవారం కోడూరి శివకుమార్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మనోధైర్యం కల్పించి తానున్నానని వివిధ కారణాలతో బాధపడుతున్న శ్రీలత, ధనుంజయ్, మాధవి లను పరామర్శించారు. ఈసందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందించి వారికి మనోధైర్యం కల్పించారు. కోట్ల ఆసినత ఉన్నా చీమకు కూడా సాయం చేయని ఈరోజుల్లోపేదలకు తాను ఉన్నానని పేదవారికి ఆర్థికసాయం అందిస్తు ముందుకు వస్తున్న శివకుమార్‌ను గ్రామస్థులు అభినందించగా, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు.

# నేడు విద్యుత్ సేవలకు అంతరాయం

*నెక్కొండ, మే 17, (ప్రభాతవార్త)* 33/11 కేవి పత్తిపాక, రెడ్లవాడ, అలంకానిపేట గ్రామాల యందు నేడు 8గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ మరమ్మత్తులు, తీగలకు అటంకంగా ఉన్న చెట్ల తొలగింపు పనులు కొనసాగుతున్నందున విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు విద్యుత్ వినియోగదారులు ఇది గమణించి సహకరించగలరని డీఈ ఆర్.శ్రీధర్ తెలిపారు.

# మున్నూరు కాపుల చైతన్య యాత్ర

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 17 :*



మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచు, వార్డు సభ్యులు, కౌన్సిలర్, కార్పోరేటర్, మున్నూరు కాపు పటేల్స్ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహిస్తున్న చైతన్య యాత్ర శుక్రవారం మణుగూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా మణుగూరులో మున్నూరుకాపు సంఘం నాయకులు వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్, మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం నాయకులు గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ గాజుల కోటేశ్వర్‌రావు, ఆవుల కనకయ్య, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల పూర్ణచందర్‌రావు, మర్రి సారంగపాణి, టి.వెంకటేశ్వర్‌రావు, చరణ్, సురేంద్రపటేల్, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి సన్మానం

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 17 :*



ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి శుక్రవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి మణుగూరుకు విచ్చేయడంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కొలేటి భవానీశంకర్, పాడెం నరేంద్రకుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, కుంట లక్ష్మణ్, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం


# నేరాల నియంత్రణకు సీసీకెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగం

**-సీఐ ఎల్.రఘుపతిరెడ్డి**

*జనగామ టౌన్, మే 17 (ప్రభాతవార్త) :*



నేరాలు జరగకుండా నియంత్రించేందుకు గాను సీసీకెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని జనగామ సీఐ ఎల్.రఘుపతిరెడ్డి సూచించారు. శుక్రవారం జనగామలో జరుగుతున్న నేరాల దృష్ట్యా బీఎంఆర్‌గార్డెన్‌లో సీసీకెమెరాలను ఏర్పాటు కార్యక్రమానికి సీఐ ఎల్.రఘుపతిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా సీఐ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ నేరాలు జరగకుండా నియంత్రించేందుకు గాను సీసీకెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఒక్క సీసీకెమెరా వంద మనుషులతో సమానమని తెలిపారు. జనగామలో ఉన్నటువంటి మిగతా ఫంక్షన్‌హాల్స్, వ్యాపార సముదాయాలు, ప్రైవేటు సంస్థలు, ప్రైవేటు పాఠశాలలు, హోటల్స్, స్కూల్స్, కళాశాలలు, సొంత ఇంటి గృహాలకు కూడా సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ భరత్, బీఎంఆర్ గార్డెన్ యజమాని ముకుందరెడ్డి, జనగామ ఫంక్షన్‌హాల్స్ అధ్యక్షుడు యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులందరికి పీఆర్‌సీని వెంటనే అమలుచేయాలి

*లింగాలఘణపురం, మే 17 (ప్రభాతవార్త) :*



ప్రభుత్వం రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జనగామ పక్షాన ఉద్యోగులందరికి 50శాతం పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మట్టపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు ఒకే దగ్గర పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులను బదిలీ చేయాలని, పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసిన ఉద్యోగుల అందరికి ఒకే విధమైన టీఏలు, డీఏలు చెల్లించాలని ఈసందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

# పిడుగుపాటుకు బర్రె మృతి

*పాలకుర్తి, మే 17 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం హరిజన కాలనీ గ్రామ పంచాయతీకి చెందిన ఐలేని దేవేందర్ రావుకు చెందిన బర్రె పిడుగు పాటుకు మృతి చెందింది. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పిడుగు పడడంతో ఇంటి ఆరుబయట కట్టేసిన బర్రెపై పిడుగు పడడం తో అక్కడికక్కడే మృతిచెందింది. బర్రె విలువ సుమారు 70వేలు ఉంటుందని బాధిత రైతు దేవేందర్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# తిమ్మరాయినిపహాడ్ గ్రామస్తుల సహకారం మరువలేనిది

**-ఘనంగా ముగిసిన గ్రామ శత వసంత వేడుకలు**

**-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి**



చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త

గత 40 సంవత్సరాల పాటు తనకు చేదోదు వాదోడుగా ఉంటూ రాజకీయ సహకారం అందిస్తున్న తిమ్మరాయినిపహాడ్ గ్రామస్తుల మేలును తాను ఎప్పటికి మరిచిపోనని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గ్రామం ఆవిర్భవించి శత వసంతంలోకి అడుగిడిగిన సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పీఠాధిపతులచే సమిష్టి దివ్యబలిపూజ, ఫాదర్‌పునీత స్వరూపంతో గ్రామ పురవీదుల్లో ప్రదిక్షణ ఆశీర్వాద ప్రార్థన అనంతరం సాంస్కృతిక వేడుకలు నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక చర్చి ఫాదర్ యాగారెడ్డితో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పీఠాధిపతులను సన్మానించారు. అలాగే వారంతా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు గుంటూరు జిల్లా నుండి వచ్చిన కొన్ని కుటుంబాలు నేడు ఎంతో విస్తరించారన్నారు. ముఖ్యంగ వ్యవసాయ పాడిపశువులతో పాటు వివిధ దేశాల్లో మత బోధకులుగా, వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో రాణించారన్నారు. వీరి యొక్క ఐక్యత పలువురికి ఆదర్శమన్నారు. తాను కూడా గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శంతంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందించారు.

**-స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహ ఆవిష్కరణ....**

గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేష్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే దొంతి ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన కన్నెదార సుబ్బారావు జ్ఞాపకార్థం అతనికి అత్యంత ఇష్టమైన నేత ఎన్‌టి రామారావు కావడంతో వారి కుటుంబ సభ్యులు తన ఇంటి వద్దే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ మేరకు వేడుకల్లో పాల్గొన్న దొంతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, బ్లాక్ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

దుగ్గొండి, మే 17, ప్రభాతవార్త



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండలంలోని చాపలబండ, రాజ్యతండ, అడవిరంగాపురం గ్రామాల్లో శుక్రవారం వన నర్సరీలను పరిశీలించారు. కాగా ఉపాధిహామి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన నర్సరీలలో మొక్కలను చావకుండా వన సేవకులు చూసుకోవాలన్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు అన్ని రకాల మొక్కలను అందేవిధంగా చేయాలన్నారు. ఉపాధిహామి పథకం కూలీలు వలుసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా చేరాలన్నారు. జాబ్‌కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించేలా చేయాలన్నారు. అనంతరం కూలీలకు రోజు ఎంత పడుతుంది. వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలు బాగా నాటితే వర్షాలు బాగా పడి చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సునిత, స్రవంతి, పృద్విరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి

చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త



అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతిచెందిన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లిలో శుక్రవారం నెలకొంది. కట్టయ్యపల్లికి చెందిన దుడ్డె శోభన్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడన్నారు. కొద్దిరోజులుగా ఇతను అనారోగ్యానికి గురయ్యాడన్నారు. ఇటీవలే వీరి తల్లి సైతం చనిపోయిందన్నారు. ఆరోగ్యం విషమించి మృతిచెందడం జరిగిందన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**కాంగ్రెస్ నాయకుల పరామర్శ....**

గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఆటో డ్రైవర్ శోభన్ మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు కట్టయ్యపల్లికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో తూటి రమేష్, బానోతు వీరన్ననాయక్, బొంత సురేష్ బాదావత్ వీరు, బోనగిరి సారయ్య, ముత్యం బద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, వెంకన్న, వీరన్న, మధు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త



వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపిఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గంలోకి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జిలు మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారందరికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తూ అలాగే పట్టభద్రుల ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో కృషిచేయాలని విజయానికి ముందుండి పోరాడాలని, ముఖ్య నాయకులకు దిశానిర్ధేశం చేశారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్‌రెడినడ, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా. గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్‌రెడినడ, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్‌లో గల మోడల్‌స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటణలో తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ నెల 25 చివరి తేదిలోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీసీ-40 సీట్స్,బీపీసీ-40 సీట్స్, సీఈసీ-40 సీట్స్, ఎంఈసీలో-40 సీట్లు మెరిట్, రోస్టర్ ఆధారంగా తీసుకోవడం జరుగుతుందని ఈ నెల 25వ తేది లోపు ఆన్‌లైన్ ద్వారా ఇట్టి అవకాశాన్ని ఇంటర్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డీడబ్ల్యూవోను కలిసిన ఏసీడీపీవోలు

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త



జిల్లా సంక్షేమ అధికారి ఎం.శారద పదవివిరమణ పొందిన తర్వాత నూతన డీడబ్ల్యూవోగా హైమావతి బాధ్యతలు చేపట్టి మొదటిసారి నర్సంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టుకు విచ్చేసిన సందర్భంగా ఏసీడీపీవోలు, ఆఫీస్ స్టాఫ్, సూపర్‌వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవోలు విద్య, శ్రీదేవి, సూపర్‌వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## అన్నదాన ప్రసాద సన్నిధి ప్రారంభోత్సవం

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త



పట్టణంలో యందు ద్వారకపేట గ్రామంలో శుక్రవారం 17మే 2024 రోజున ద్వారకా వేణుగోపాల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణం యందు ఆలయ చైర్మన్ గంధం నరేందర్‌గుప్తా ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ వేడుకలు రెండో రోజు కొనసాగుతుండగా ప్రధాన అర్చకులు ఆరుట్ల వెంకటచారునయలు శ్రీధరాచార్యులు బృందం పూజా నిర్వహణలో అన్నప్రసాద సన్నిధి చిన్న శుభకార్య నూతనగృహప్రవేశం ప్రారంభోత్సవం ఏర్పాటులో ఆలయ అర్చక బృందం, ఆలయ కమిటీ భక్తులు పాల్గొనగా ఉదయం ఐదు గంటల సుపబాత సేవలతో మొదలుకొని అష్టోత్తర శత 108 కలశములతో స్వామివారికి మూలవిరాట్టులో ఉత్సవ మార్తులకి అభిషేకం మహాత్రిమంజనం విశిష్ట అర్చనలు నిర్వహిస్తూ అన్నప్రసాద సన్నిధి దాతలు ద్వారకపేట వ్యాస్తవ్యులు కీర్తిశేషులు కటంగూరి ప్రేమానందరెడ్డి, సుమతి, కీర్తిశేషులు కటంగురి దయానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గీతాకార్మిడికి నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, మే 17, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బాదిత గీత కార్మికున్ని ఆ సంఘం నాయకులు శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మండ అంజయ్యగౌడ్ ఇటీవలే తాడిచెట్టుపై నుండి జారిపడి గాయపడ్డారు. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల రమేష్ గ్రామానికి చేరుకొని బాదితున్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తిని నమ్ముకొని జీవించే గీత కార్మికులకు ప్రభుత్వ ఆధరణ దొరకడం లేదన్నారు. ఎంతో మంది గీత కార్మికులు గాయపడటం, చనిపోవడం జరుగుతుందన్నారు. అలాంటి వారికి రావాల్సిన ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. అంతేగాకుండా సరైన ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సహం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆరెల్లి శ్రీనివాస్‌గౌడ్, తడుక కొమురయ్యగౌడ్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాసాని రమేష్, కాసాని బాబు, మండల ప్రశాంత్‌గౌడ్, మధుగౌడ్ తదితరలు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నర్సంపేట, మే 17, ప్రభాతవార్త

పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఈ విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ఎంపిసి, బిపిసి కోరునసలలో ప్రవేశాలకు దరఖాస్తులను కోరుతున్నారు. పదో తరగతి పాసైన గిరిజన, గిరిజనేతర విద్యార్థులు ప్రవేశాలకు అర్హులని తెలిపారు. సంబంధిత ధృవీకరణ పనరతాలతో ఈ నెల 23న నర్సంపేటలోని కళాశాలలో జరిగే కౌన్సింగ్‌కు హాజరు కావాలని ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకన్న తెలిపారు.

# ప్రమాదాలకు నిలయం ఈ మూలమలుపు

టేకుమట్ల, మే 17, ప్రభాతవార్త

టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట ఊరు బయట మూలమలుపు ప్రమాదాలకు నిలయముగా మారిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. రాఘవరెడ్డిపేట, ఇప్పలపల్లి గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకొని ఉన్న, క్వారీ గొయ్యి చాలా ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఈ గొయ్యి వల్ల ప్రమాదాలు పొంచి ఉందని తెలిసి కూడా రోడ్డు, భవనాల శాఖ వారు ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేకపోవడం వలన మండలంలో ఎంతో మందికి యాక్సిడెంట్ అయి కాళ్ల



చేతులు విరిగి, తలలకు బలమైన గాయాలు తగిలిన సంఘటనలు ఎంతోగానో ఉన్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి వాళ్లు స్పందించి. మండలంలో మూలమలుపులు ఉన్న గ్రామాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేసి, రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి ప్రమాదాలు జరిగే ప్రదేశాన్ని ఒక ప్రత్యేక గుర్తుతో సూచించే విధంగా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## ఆర్చరి వేసవి శిక్షణ శిబిరం

పర్వతగిరి, మే 17, ప్రభాతవార్త

ఆర్‌డీఎఫ్ ఆర్చరి అకాడమి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం ఈ నెల 20వ తేది నుండి జూన్ 5వ తేది వరకు కొనసాగుతుందని ఆర్చరీ కోచ్ రేణు మండల్ తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా షూటింగ్, బాడి పోస్టు ఫిజికల్ ఆక్టివిటీ, ఇతర విషయాల గురించి అవగాహన కల్పించటం కోసం ఈ వేసవి శిక్షణ శిబిరం ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొన్న బాలబాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఏ.జనార్ధన్ తెలిపారు. మండలంలోని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు పూర్తి వివరాల కోసం 9959301913, 9989030018 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

పర్వతగిరి, మే 17, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొన్నిటిని అమలుపర్చి పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లిన విషయం తెలిసిందే. అలాగే ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనపై దృష్టి పెడతానని చెప్పడం ద్వారా 2018 డిసెంబర్ 1వ తేది నుండి అప్పులు తీసుకున్న రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపచేయాలని ధరణి రైతు సంక్షేమ సంఘం పర్వతగిరి మండల రైతులు కోరుతున్నారు. ఇటీవల పలు పత్రికల్లో 2019 ఏప్రిల్ 1వ తేది నుండి, 2023 డిసెంబర్ 10వ తేదిలోపు అప్పులు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని వచ్చిన దానిపై కొంత వెసులుబాటు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో ధరణి రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొల్లూరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి బక్కి రాజు, ఉపాధ్యక్షుడు బక్కి శ్రీనివాస్, సభ్యులు వర్ధనేని కేశవరావు, కొల్లూరి వెంకటస్వామి, కొల్లూరి మల్లయ్య, ఎండి. యాకుబ్, బక్కి యాకయ్య, చిరుకొండ అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఆదర్శ కమిటీలు త్వరితగతిన పనులు పూర్తిచేయాలి

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా గడువులోగా పనులు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతకుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధరణి పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు, చేపట్టనున్న పనులు, పనులపై జిల్లాల కలెక్టర్లతో చర్చించారు. వాటి వివరాలను సీఎస్ ఆయా జిల్లాల కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల్లో నాణ్యత ఉండాలని, డ్యూయల్ డెస్కులు, పెయింటింగ్ పనులు ఎక్కువ కాలం మన్నికగా ఉండేలా సంబంధిత ఏజెన్సీలు పాఠశాలల్లో సమకూర్చే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని, తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్‌రెడ్డి, జడ్పీసీఈవో విద్యలత, డీఆర్‌వో నాగపద్మజ, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి వసంతలక్ష్మి, పౌరసరఫరా కార్పొరేషన్ మేనేజర్ మహేందర్ జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు, డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, వ్యవసాయ శాఖ జేడీ రవందర్‌సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా నిలుస్తున్న భరోసా కేంద్రం

**-వరంగల్ పోలీస్ కమీషనర్**

**అంబర్ కిషోర్‌ఝా**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

వరంగల్ పోలీస్ కమీషనరేట్ భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులకు అక్కున చేర్చుకొని వారికి అండగా నిలుస్తోందని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నమోదైన లైంగిక దాడుల కేసుల్లో బాధితులు వైద్య, వసతి, ఆర్థిక, న్యాయపరంగా సహకారం అందిస్తున్న భరోసా కేంద్రంలో ఈ కేసుల్లోని నిందితులకు శిక్షలు పడేవిధంగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పనితీరును అభినందిస్తూ



తెలంగాణ మహిళా భద్రత విభాగం అడీషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీస్ షీకాగోయేల్ జారి చేసిన ప్రశంస పత్రాలను వరంగల్ పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా భరోసా కేంద్రం అధికారులు సిబ్బందికి అందజేశారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో భరోసా కేంద్రం ఇన్స్పెక్టర్ సువర్ణ, ఎస్ఐ శ్రావణి, ఇతర సిబ్బంది నీరజ, నవ్య, సాగరిక, సుమలత, రజిత, పవిత్ర, మౌనిక తదితరులు ఉన్నారు.

**జయశంకర్ వార్త**

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కేటికే ఓసీపీ 02 వద్ద కార్మిక సంఘాల నిరసన

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 వద్ద ఐఎన్‌టియుసి, ఏఐటియుసి నాయకులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గని మేనేజర్ క్రిష్ణప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య మాట్లాడుతూ కేటికే ఓసీపీ 02కు చెందిన మిషినరీలతో పాటు ఈపీ ఆపరేటర్స్, టెక్నిషియన్స్, జనరల్ మజ్దూర్‌లను బదిలీపై పంపించరాదని డిమాండ్ చేశారు. అదే విధంగా డిప్యూటేషన్‌పై కూడా బదిలీ చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసునూటి రాజేందర్, ఏబూసి ఆగయ్య, బి మధుకర్‌రెడ్డి, పానుగంటి కృష్ణ, మండల శ్రీనివాస్, కే రాజయ్య, ప్రభాకర్, ఏఐటియుసి నాయకులు కరీముల్లా, రాంచందర్, కృష్ణ, చేరాలు, మల్లేష్, టీబీజీకేఎస్ సంపత్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

భూపాలపల్లి, మే17, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా పనిచేసిన బళ్లారి శ్రీనివాసరావు ఇటీవల ఉద్యోగ విరమణ చేయగా కేటికే 5వ గని ఆవరణలో టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బళ్లారి శ్రీనివాసరావును శాలువా కప్పి సన్మానం చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. టీబీజీకేఎస్ నాయకులు రాయిశెట్టి కనకయ్య, దేవరకొండ మధు, నరేష్, నందికొండ రమణారెడ్డి, నరేందర్, కందుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడేవారికి ప్రాధాన్యత

**-పట్టభద్రులు ప్రశ్నించే గొంతుకే ఓటు వేయాలి**

**-గ్రాడ్యుయేట్ సమస్యల పట్ల రాకేష్‌రెడ్డికి అవగాహన**

**-జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, మే 17 :

కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు, నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రాధాన్యత ఉంటుందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పినపాక నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పట్టభద్రులను కలిసి ప్రతి ఒక్క కార్యకర్త మొదటి ప్రాధాన్యత ఓటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి పడేలా ప్రభావితం చేయాలన్నారు. ఉన్నత విద్యావంతులు రాకేష్‌రెడ్డికి గ్రాడ్యూయేట్ సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు ప్రశ్నించే గొంతు రాకేష్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. ప్రతి కార్యకర్త, నాయకులు సమన్వయంతో సాధ్యమైనంత వరకు ప్రతి పట్టభద్ర ఓటరును కలిసే ప్రయత్నం చేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను సొంత పార్టీ వారే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, కొలేటి భవానీశంకర్, ముత్యం బాబు, సతీష్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## -ఏఐకెఎంఎస్ డిమాండ్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే17,(ప్రభాతవార్త)

మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె బాబన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు హలావత్ లింగన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి, జమాండ్లపల్లి కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి తేమశాతం అధికంగా



రావడంతో కాంటాలు పెట్టడం లేదని టోకెన్ పద్ధతి ద్వారా కాంటాలు ఆపడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తెలంగాణ ప్రాంతంలో మరో నాలుగు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటిస్తున్నందున తేమశాతంతో సంబందం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంటాలు పెట్టని యెడల రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ పాపయ్య, లింగన్న, సోమనర్సన్న, ఎల్లయ్య, వీరన్న, శిరశెట్టి సత్యం, సురేష్, సందు లింగన్న, బాలు, రత్నం, వెంకన్న, వెంకన్న, సందు రమేష్, అలకుంట్ల వెంకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# రైతులను మోసం చేస్తే సహించేది లేదు

## -మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్

మరిపెడ,మే17,(ప్రభాతవార్త)



దేశానికి వెన్నుముకలాంటి అమాయక రైతులను వ్యాపారస్థులు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించి మోసం చేస్తే సహించేది లేదని మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ వ్యాపారస్థులను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్స్, పెస్టిసీడ్స్ వ్యాపారస్థులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను మాత్రమే విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే సహించేది లేదన్నారు. కాలంచెల్లిన మందులను విక్రయించోద్దన్నారు. రైతులు షాపు యజమాని వద్ద కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎమ్మార్పి కంటే అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదన్నారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన క్రిమిసంహారక మందులను మాత్రమే విక్రయించాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారి సైదమ్మ, జావిద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా జగద్గురు మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం

## -విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

మరిపెడ,మే17,(ప్రభాతవార్త)



కాలజ్ఞాన ప్రధాత, జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 331వ ఆరాధన మహోత్సవాన్ని మండలకేంద్రంలోని విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విశ్వబ్రహ్మణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామివారు సజీవ సమాధి విశిష్టలోకి వెళ్లిన రోజు కావడంతో మరిపెడ విశ్వకర్మసంఘం ఆధ్వర్యంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి,గోవిందమాంబ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్రస్వామివారు సజీవ సమాధి నిష్ట వహించి 330సంవత్సరాలు పూర్తిచేసుకొని 331వ సంవత్సరంలోకి అడుగుపెట్టారని వీరబ్రహ్మేంద్రస్వామివారి కరుణ కటాక్షాలతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణసంఘం అధ్యక్షుడు అనుముల సుధాకర్, ఉపాధ్యక్షుడు కొరవి మధు, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి చంద్రమౌళి, రమణ, సతీష్, రాజేష్, శంకరయ్య, రమేష్, రవి, శ్రీనివాస్, బ్రహ్మం, రవి, ఉపేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తా

కురవి,మే17,(ప్రభాతవార్త)

త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలపై నిత్యం ప్రశ్నిస్తానని స్వతంత్ర్య ఎమ్మెల్సీ అభ్యర్ధి పాలకురి అశోక్ అన్నారు. శుక్రవారం గ్రాడ్యుయేట్స్ ఓటర్లను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఆయన వెంట నిరుద్యోగులు ఉన్నారు.



# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

## -ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

నర్సంపేట, మే 17, (ప్రభాతవార్త)



నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెప్పాలని రాబోయే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో ఎమ్మెల్సీ ఇంచార్జిలతో ఎమ్మెల్సీ పట్టణ ఇంచార్జి గోనె యువరాజు, రాయిడి దుశాంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ పేరుతో ఓట్లు వేయించుకొని కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసిందని నాలుగు వేల నిరుద్యోగ బృతి, 50వేల ఖాళీలతో మెగా డీఎస్సీ పెడతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు జాబ్‌క్యాలెండర్ ప్రకటన ఊసే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న బ్లాక్ మేయిల్ అని ప్రశ్నిసానతనని చెప్పే మల్లన్న కాంగ్రెస్ పార్టీని ఒక్క సరైనా ప్రశ్నించారా అని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవాడు కావాలో ప్రభుత్వాన్ని ప్రసంశించే వారు కావాలో ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, తిరుమల, సదానందం, ఎండి. పాషా, గందం రజిత, చంద్రమౌళి, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, క్లస్టర్ బాధునయలు బండి రమేష్, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మించిన ప్రహారిగోడ తొలగింపు

దుగ్గొండి, మే 17, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో కందికొండ శ్రావణ్ అక్రమంగా కంపోండ్‌వాల్ నిర్మాణం చేపట్టారని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి కల్పన ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మాణం చేపట్టిన కంపోండ్ వాల్‌ను తొలగించారని పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తెలిపారు. నిర్మాణం చేపట్టేముందు అనుమతులు తప్పకుండా పొందాలన్నారు. ఇరువైపుల గేట్లను అమర్చిన వాటిని తొలగించారన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, మే 17, (ప్రభాతవార్త)



మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన బోళ్ల చంద్రమౌళి తల్లి బోళ్ల ఎల్లమ్మ దశదిన కర్మ సందర్భంగా సొసైటి చైర్మన్ మారం రాము వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిపట్ల ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు లాయర్ కొమ్ము రమేష్, తాటిపెల్లి శివకుమార్, ఈదునూరి వెంకన్న, జి.తిరుపతి, ముద్దం శ్రీను, కొంకల యాకయ్య, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్, గండ్రకోటి నరేందర్, మార్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షం

## -పిడుగుపాటుకు గేదె మృతి

బయ్యారం,మే17,(ప్రభాతవార్త)



మండలంలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఒక్కసారిగా మండలం అతలాకుతలం అయింది. మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో పిడుగుపడి జక్కుల తిరుపతికి చెందిన పాడి గేదె మృత్యువాత పడింది. మృతిచెందిన గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి

మహబూబాబాద్,మే17,(ప్రభాతవార్త)



గాలిదుమారాలకు విద్యుత్ తీగలు తెగిపడడంతో తీగెలు తగిలి పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని బేతోలు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని బేతోలు గ్రామానికి చెందిన ఏడబోయిన నారాయణకు చెందిన పాడిగేదె రోజుమాదిరిగానే మేతకు వదిలిపెట్టారు. ఈ క్రమంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి విద్యుత్ తీగలు జారడంతో అటువైపు వెళ్లిన గేదెకు తగులకు అక్కడికక్కడే మృతిచెందింది. సుమారు 70వేల విలువచేసే పాడి గేదె మృతిచెందడంతో రైతు కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# అకాల వర్షాలతో చెరువుల్లో జలకళ

## -పెరిగిన బయ్యారం చెరువు నీటిమట్టం

బయ్యారం,మే17,(ప్రభాతవార్త)



మండలంలోని గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో బయ్యారం పెద్దచెరువుతో పాటు మండలంలోని పలు గ్రామాల చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వర్షానికి వచ్చిన వరదనీరు బయ్యారం పెద్దచెరువులోకి రావడంతో నీటిమట్టం 9అడుగులకు చేరుకుంది. మండలంలో 91.6వర్షాపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అకాల వర్షంకారణంగా చిన్నతరహా ఇటుక పరిశ్రమదారులు తీవ్రంగా నష్టపోయినట్లు ఇటుకబట్టీల యజమానులు తెలిపారు. చిన్నచెరువుల మత్తడి పోయడంతో జాలర్లు చేపలు పట్టించేందుకు సందడి చేశారు.

# గిరిజన గురుకుల పీవీటీజీ ఆదిమ గిరిజన తెగల కళాశాలలో ధరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం ప్రభాతవార్త:

2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో నడపబడుతున్న 02 గిరిజన గురుకుల పీవీటీజీ ఆదిమ గిరిజన తెగల కళాశాలలో టిటిడబ్ల్యూఆర్, పివిటిజి-సీఓఈ(బాలురు), టీటీడబ్ల్యూఆర్, పివిటిజి-సీఓఈ(బాలికలు) హయత్ నగర్, హైదరబాద్ నందు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల కొండ రెడ్డి, చెంచు, కొలమ్, తోటి, కొలవర్, తెగకు చెందిన బాలురు, బాలికలు పదవ తరగతి నందు 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందగూరు కళాశాలలు టీటీడబ్ల్యూఆర్, పివిటిజి, సిఓఈ బాలుర హయత్ నగర్‌లో(ఎంపీసీ, బైపిసి, సిఈసీ, హెచ్‌ఈసీ), టిటిడబ్ల్యూఆర్, పివిటిజి-సీఓఈ బాలికలు హయత్ నగర్(ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీలలో సీట్లు కలవని ఆయన అన్నారు. పై కళాశాలలో అడ్మిషన్స్ పొందిన వారికి ఉచిత విద్య, హాస్టల్ వసతి కల్పించి, ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించడంతోపాటు నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం మూడు జతలు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ కాలేజీ బ్యాగు, ట్రంక్ పెట్టెలు, బెడ్ షీట్స్, టవల్, ప్లేట్లు, గ్లాసు, కాస్మెటిక్ చార్జెస్ సబ్బులు, బార్బర్ చార్జెస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.



ఈ కళాశాలలో చేఇరన విద్యార్థులకు ఎంపీసీ గ్రూపులో ఆసక్తి ఉన్న విద్యార్థులకు మొదటి సంవత్స రంలో ప్రారంబం నుంచి ఫ్రీగా ఎన్ఐటీ(జెఈఈ మెయిన్స్), ఐఐటీ(జెఈఈ అడ్వాన్స్) కోచింగ్ క్యాంపులు నిర్వహించి ప్రత్యేమైన తరగతులు నిర్వహించడం జరుగుతుందని, బైపీసీ గ్రూపులో ఆసక్తి ఉన్న విద్యార్థులకు మొదటి సంవత్సరం ప్రారంభం నుంచే నీట్(మెడిసిన్), ఈఏపీసీఈటీ(అగ్రికల్చర్, బీఫార్మసీ) కోచింగ్ క్యాంపు నిర్వహించి ప్రత్యేకమైన తరగతులు నిర్వహించడం జరుగుతుందని, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులో ఆసక్తి ఉన్న విద్యార్థులకు మొదటి సంవత్సరం ప్రారంభం నుంచే లా సెట్, సీయు సెట్, ప్రత్యేకమైన తరగతులు నిర్వహించడం జరుగుతుందని, హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రభుత్వం తరపున ఎన్నో అవకాశాలు కల్పిస్తామని, గత సంవత్సరం ఈ కళాశాలలో నీట్‌లో 3 సీట్లు, ఐఐటీలో 2 సీట్లు, ఫార్మసీలో 6 సీట్లు, ఇంజనీరింగ్‌లో 10 సీట్లు, సీయు సెట్‌లో ఒక సీటు, లా సెట్‌లో 2 సీట్లు సాధించడం జరిగిందని అన్నారు. కావున అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తులను ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం నందు పనివేళల్లో ఈనెల 18 నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని, తదుపరి వివరాల కొరకు 95507 30261, 9440 398 993, 9640 853914 చరవాణి నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

# తొర్రూరు వార్త

## స్మశానవాటిక భూమిని ఆక్రమించారని ఆరోపణ?

ఇనుగుర్తి,మే 17, ప్రభాతవార్త



అధికారం అండతో మండల కేంద్రంలోని దళితుల స్మశాన వాటికను ఆక్రమించుకున్నాడని గ్రామానికి చెందిన దళితులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే....దళితులు దేవులపల్లి చిన్న వెంకన్న,మల్లెపాక రమేష్,తమ్మడపెల్లి యేసు,గుజ్జునేరి బాబురావు,తమ్మడపల్లి యాదగిరి,గడ్డం వెంకన్న,గుజ్జునూరి వెంకన్న,బూర ఐలయ్య,బూర రాఘవరాజు,బూర ఇస్త్రారి,బూర రజినికాంత్,దేవులపల్లి ప్రసాద్ తెలిపిన వవరాలు ఇలా ఉన్నాయి...గత కొన్ని సంవత్సరాల క్రితం ఒద్దిరాజు సోదరులు,ఆకుల రామయ్య కుటుంబ సభ్యులు గ్రామానికి చెందిన 512సర్వే నెంబర్‌లో 1.27గుంటల భూమిని దళితులకు విరాళంగా ఇచ్చారని,అట్టి భూమిలో తాతలు,తండ్రుల నుండి ఈ స్దలంను స్మశాన వాటికగా ఉపయోగించుకుంటూ గోరీలను కట్టడం జరిగిందన్నారు.కానీ ఇటీవల అస్దలంను మాజీ సర్పంచ్ గుజ్జునూరి బొందయ్య అక్రమంగా ఆక్రమించుకుని గోరీలను తొలగిస్తూ చదును చేస్తున్నాడన్నారు.ఈ విషయంపై తహశీల్దార్ వినతిపత్రం ఇచ్చిన నేప్యదంలో విచారణ చేసి న్యాయం జరిగేల చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా అక్రమించుకున్న భూమిలో పనులు చేయకుండా నిలిపివేసి,మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## చిన్ననాటి మిత్రుడికి ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామంలో ఉన్నటువంటి సెంట్ తెరిసా హై స్కూల్ 2001-2002 పదవ తరగతి మిత్రులు తన తోటి స్నేహితుడైన చిన్ననాటి మిత్రుడు జబ్బర్ ఇటీవల హై బీపీ కారణంగా పక్షవాతం రావడంతో శుక్రవారం నరేష్, రామ్‌లాల్, ప్రభుకుమార్, సిద్దిక్, ఆలీ, రాజా ద్వారా మిత్రులు ఇచ్చిన అమౌంట్ తమ మిత్రుడు బబ్బర్‌కి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అట్టి అమౌంట్ అందజేయడంతో మిత్రులకు జబ్బర్ కృతజ్ఞతలు తెలియజేసారు. తన మిత్రుడికి ఎటువంటి సహాయం అందించడానికి అయినా మేం సిద్ధంగా ఉన్నామ్ అంటూ తనకు భరోసా కల్పించారు.

## తునికాకు కట్ట రేటును నిర్ణయించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలో తునికాకు కళాలను తనిఖీ చేసిన పరిశీలించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న పరిశీలించిన సందర్భంగా సాయన్న మాట్లాడుతూ.. పైడిగూడెం చింత కుప్ప తునికాకు కళ్ళంలో కట్టలు కొనుగోలు చేస్తున్న కళ్ళెందారులను సూపర్వైజర్ ఉమర్‌ని కట్ట రేటు నిర్ణయించిన పత్రాన్ని అండగా కాంట్రాక్టర్ కార్మికులకు మధ్య చర్చ జరగలేదని, అందుకనే తునికాకు కట్ట రేటు నిర్ణయించిన పత్రాలు మా దగ్గర లేవని అన్నారని తెలిపారు. వెంటనే దుమ్ముగూడెం తహసిల్దార్ కాంట్రాక్టర్‌ను పిలిచి చర్చలు జరిపి కట్ట రేటు నిర్ణయించాలని, కలియదారుల కమిషన్ పెంచాలని, తునికాకు సేకరణ కార్మికులకు కలంలోనే డబ్బులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.



## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన మహోత్సవం

### -విశేషంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో శ్రీ గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయము స్థానిక మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి 331వ ఆరాధనా మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవపేతంగా జరిగింది. తెల్లవారు జామునుండి భక్తులు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకుని, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృఫకు పాత్రులైయ్యారు. కమిటీ వారు మాట్లాడుతూ.. స్వామి వారు వైశాఖ శుద్ధ దశమి రోజున సజీవ సమాధి చెందిన రోజున ఆరాధన మహోత్సవాన్ని నిర్వహిస్తారని ఆలయ కమిటీ వారు తెలిపారు. భూత, భవిష్యత, వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన కలియుగ దైవము వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని స్వామివారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అందరికీ స్వామివారి కృపా కటాకాక్షలు ఉంటాయని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క భక్తునికి ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరాచారి, కృష్ణమాచారి, డాక్టర్ లక్కోజు విష్ణు, యాలబాక వినోద్, కొండయ్య, భాస్కరాచారి, బెజ్జంకి కనకాచారి, సత్యనారాయణ చారి, గ్రామ విశ్వబ్రాహ్మణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వచ్ఛంధంగా రోడ్డుమరమత్తు పనులు

ఇనుగుర్తి,మే 17, ప్రభాతవార్త

మండలంలోని చిన్ననాగారం నుండి సీతారాంపురం గ్రామానికి వెళ్ళే దారిలో గుంతుల,గుంతలు పడి,రాత్రి కురిసిన వర్షానికి గుంతలో నీరు నిల్వ ఉండి వాహానాలకు ఇబ్బందిగా మారింది.ఈ క్రమంలో గ్రామానికి చెందిన డివిజన్ యూత్ విభాగం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బడారు శ్రీనివాస్‌రెడ్డి స్పందించి కంకర,డస్టుతో సంబందిత గుంతలు పూడ్చడంతో రోడ్డు ఇబ్బందులు తొలిగాయని పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బండారి రామిరెడ్డి,శ్రీధర్‌రెడ్డి,భూక్య బాలాజీ నాయక్, బొబ్బల ముత్తయ్య,బైరు హరిప్రసాద్,శరత్‌బాబు,బత్తిని మురళి, పంచాయతీ కార్యదర్శి వేద రాజేశ్వర్,జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నవీన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

పెద్దవంగర,మే17,ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌తో ఇటీవల మృతిచెందిన జర్నలిస్ట్ తాళ్లపల్లి నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీనియర్ జర్నలిస్టు సుంకరి ఓంకార్, జాటోతు దామోదర్‌లు అన్నారు. శుక్రవారం కొరిపల్లి గ్రామంలో నవీన్ కుటుంబాన్ని సీనియర్ జర్నలిస్టులు రంగు లక్ష్మణ్, బారి విక్రమ్, జాటోతు సుధాకర్, పెద్దవంగర నివాసి సుంకరి మురళీధర్‌తో కలసి పరామర్శించి ఆర్థికసాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నవీన్ అకాల మరణం బాధాకరం అన్నారు. ప్రమాధవశాత్తు మరణించిన నవీన్ కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రెషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కోరారు. జర్నలిస్టులు తాళ్లపల్లి మల్లేష్, నాయకులు కరుణాకర్ తదితరులు ఉన్నారు.



# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న గూడూరు గుడి

## రేపటి నుండి 25 వరకు వేడుకలు

## 23న స్వామి వారి కళ్యాణోత్సవం

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్స వాలకు ముస్తాబవుతోంది. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి వారం రోజుల పాటు స్వామివారి అధ్యయనోత్స వాలు, బ్రహ్మోత్స వాలు నిర్వహించడం వందల సంవత్సరాలుగా ఆనవాయితీగా



వస్తున్నది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఈనెల 19 నుండి స్వామి వారి బ్రహ్మోత్స వాల నిర్వహణకు ఆలయ కమిటీ అవసరమైన ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్స వాలను ఘనంగా నిర్వహించే లక్ష్యంతో ఆలయ కమిటీ పట్టణవాసులందరినీ ఈ వేడుకల్లో భాగస్వాములను చేసేం దుకు తీర్మానించింది. ఆర్థిక పరమైన వనరుల కొరకు విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టింది. ఈనెల 19 నుండి మూడు రోజుల పాటు అధ్యయనోత్స వాలు నిర్వహిస్తారు. 21న పరమ పదోత్స వంతో ఈ వేడుకలు ముగించిన తర్వాత ఈనెల 22 నుండి ఆలయ ప్రాం గణంలో ధ్వజారోహణం, గరు డముద్ద వేడుకలతో బ్రప శ్మో త్స వాలు ప్రారంభం కాన ున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఈనెల 23న వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజు రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణోత్స వ వేడుకను కన్నుల పండుగగా నిర్వహి ంచను న్నారు. 24న హనుమాన్ భక్త మండల ఆధ్వర్యంలో పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహి ంచేందుకు నిర్ణయించారు. అదే రోజు సాయంత్రం బండ్లు తిరుగుడు వేడుక నిర్వహిస్తారు. ఈనెల 25న తెల్లవారుజామున దోపుసేవ, ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో దేవతలకు వసంతోత్స వ వేడుక నిర్వహించిన అనంతరం స్థానిక పాకాల వాగులో స్వామి వారికి చక్రతీర్థం నిర్వహి ంచనున్నారు. అదేరోజు రాత్రి శ్రీపుష్పయాగం, ద్వాదశ వాహన సేవలతో బ్రహ్మోత్స వాలకు ము గింపు పలుకనున్నారు. కాగా వారం రోజుల పాటు ఘనంగా నిర్ వహి ంచనున్న స్వామి వారి బ్రహ్మోత్స వాలలో భక్తులు అధిక సంఖ ్యలో పాల్గొని విజయవంతం చేయ ాలని, స్వామి వారి సేవ కొరకు కానుకల సమర్పించాలని ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసు ందర్‌రెడ్డి, అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌లు కోరారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరద రాజాచార్యులు, అర్చకుడు వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో పూజారుల బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య బ్రహ్మోత్స వ వేడుకలు నిర్వహించనున్నారు.



# పెరిగిన వేతనాలు అమలు చేయాలి

*కేసముద్రం, మే 17, ప్రభాతవార్త*



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కార్మికులకు పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్ చేసారు. హమాలి యూనియన్ అధ్యక్షుడు మిట్టకడుపుల వెంకన్న అధ్యక్షతన శుక్రవారం కేసముద్రంలో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరిగిన వేతనాలను అమలు చేయడంలో వ్యాపారులు అవలంబిస్తున్న మొండి వైఖరిని విడనాడాలన్నారు. గత సంవత్సరం ముగింపులో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం జనవరి 2024 నుండి నూతన రేట్లను అమలు చేయాల్సి ఉండగా కొంతమంది వ్యాపారులు వీటిని అమలు చేయడం లేదని ఆరోపించారు. లోకల్ కార్మికులతో పాటు గత నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న బిహారీ కార్మికులకు కూడా పెరిగిన వేతనాలు ఇవ్వడం లేదని, పైగా వారిని వెళ్లగొట్టి కొత్తవారిని తెచ్చుకుంటామని కొంతమంది వ్యాపారులు బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. కొత్త వేతనాల అమలు విషయంలో ఇప్పటికే అనేక పర్యాయాలు ఛాంబర్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డికి మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. వెంటనే పెరిగిన వేతనాలను కార్మికులకు అమలు చేయకుంటే ఇఫ్టూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో బండిరాజు, సోహన్‌యాదవ్, చందన్‌కుమార్, అస్లాక్, హౌదేష్‌కుమార్, రాజ్‌బలి పాల్గొన్నారు.

# రైతుల గురించి మాట్లాడే నైతికహక్కు బిఆర్‌ఎస్‌కు లేదు

*కేసముద్రం, మే 17, ప్రభాతవార్త*



రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి విమర్శించారు. కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత విషయ ాలపై నిర్వహించిన సమా వేశంలో ఆయన మాటా ్లడారు. రైతులకేదో అన్యాయం జరు గుతున్నట్లు బిఆర్‌ఎస్‌పార్టీ వారు కేసముద్రం మార్కెట్ స ామీపంలో ధర్నా చేయడం సి గ్గుచేటన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంలో, నష్టపోయిన పం టలకు పరిహారం చె ల్లిం చడంలో విఫలమైన బిఆర్ఎస్ నేడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం విడూ ్డరంగా ఉందన్నారు. కే ంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినప్పుడు వారికి మద్దతు పలికిన బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు దొడ్డురకం ధాన్యం పండించవద్దని కండీషన్ పెట్టినపుడు రైతుల ఇబ్బందుల గురించి తెలియలేదా అని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15 లోగా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయఢంకా మ్రోగించనుందని తెలిసి బిఆర్ఎస్ నాయకులకు ఏమి చేయాలో తెలియక కొత్తగా రైతుల పేరుతో యాగి చేయడం వారి అవివేకానికి నిదర్శ నమన ్నారు. ఈ సమావేశంలో సామ సుధాకర్‌రెడ్డి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, పోతుల రవి, లింగాల నేతాజీ, కృష్ణమూర్తి, ఏలియా, మహే ందర్‌రెడ్డి, బాల ునాయక్, యాకయ్య, సురే ందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




# విద్యుద్ఘాతంతో పశువులు మృతి

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

మేతకై వెళ్లిన పశువులు కింద తెగిపడి ఉన్న విద్యుత్ వైర్‌ను తాకి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని మదనాపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన గోశాలకు చెందిన పశువులను కాపరి రోజులాగే గ్రామంలో స్మశానవాటిక సమీపంలో మేతకై తరలించాడు. వీటిలో ఓ ఎద్దు, గేదె ఆ ప్రాంతంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్ (కండక్టర్)ను తాకడంతో అవి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గోశాలకు చెందిన సుమారు 25 పశువులు మేతకై తరలించగా ఈ సంఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన కాపరి మిగతా పశువులను ఆ ప్రాంతం నుండి దూరంగా పంపించడంతో మిగతా పశువులు ఈ ప్రమాదం నుండి బయటపడ్డాయని గ్రామస్తులు తెలిపారు.

# విద్యుద్ఘాతంతో పశువులు మృతి

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*

మేతకై వెళ్లిన పశువులు కింద తెగిపడి ఉన్న విద్యుత్ వైర్‌ను తాకి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని మదనాపురం గ్రామ ంలో శుక్రవారం జరిగింది. గ్రా మస్తులు తెలిపిన ప్రకారం వివ రాలిలా ఉన్నాయి. మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన గోశాలకు చెందిన పశువులను కాపరి రోజులాగే గ్రామంలో స్మశానవాటిక సమీపంలో మేతకై తరలించాడు. వీటిలో ఓ ఎద్దు, గేదె ఆ ప్రాంతంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్ (కండక్టర్)ను తాకడంతో అవి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గోశాలకు చెందిన సుమారు 25 పశువులు మేతకై తరలించగా ఈ సంఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన కాపరి మిగతా పశువులను ఆ ప్రాంతం నుండి దూరంగా పంపించడంతో మిగతా పశువులు ఈ ప్రమాదం నుండి బయటపడ్డాయని గ్రామస్తులు తెలిపారు.



# కలకత్తతండాలో విశాదం

*గూడూరు, మే 17, ప్రభాతవార్త*



రైలు ప్రమాదంలో గూడూరు శివారులోని కలకత్తతండాకు చెందిన వాంకుడోతు విక్రం (17) అనే యువకుడు మృతి చెందిన సం ఘటన ఆ తండాలో విశాదం నింపింది. తండాకు చెందిన వాంక ుడోతు దేవేందర్, నీల దంపతుల కుమారుడు విక్రం ఈనెల 16 రాత్రి ఖమ్మం జిల్లా మధిర రైల్వే స్టేషన్‌లో రైలు దిగబోయి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సకై తరలిస్తుండగా మృతి చెందినట్లు తండావాసులు తెలి పారు. ప్రమాదంలో గాయ ుపడిన విక్రంను తొలుత ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విశమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. ఖమ్మంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విక్రం జెఇఇ మెయిన్స్ పరీక్షల గురించి హైదరాబాద్ వెళ్లి తిరిగి ఖమ్మం వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తండావాసులు తెలిపారు. జీవనోపాధి కొరకు దేవేందర్ దంపతులు గత కొంతకాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. కాగా పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని శుక్రవారం రాత్రి తండాకు తరలించారు. విక్రం మృతితో తండావాసులు కన్నీటి పర్యంతమయ్యారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్త అవసరం

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, టెక్నాలజీని వాడుకొని సైబర్ నేరగాళ్లు, ప్రజలకు తెలియకుండాను వారి డబ్బులను దోచుకుంటున్నారని, ప్రజలు అనవసర లింక్‌లు క్లిక్ చేయొద్దని, ఓటిపి, పాస్‌వర్డ్‌లు ఎవరికి చెప్పొద్దని, అప్రమత్తతోనే మోసాలకు చెక్ పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ-మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతన్నారని, ప్రజలు, విద్యార్థులు, యువకులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడోద్దని, గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్‌బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటిపిలు వస్తే ఎవరికి చెప్పవద్దని ఎస్పిగారు సూచించారు. లాటరీలు, బ్యాంకుల రివార్డు పేరిట, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశ చూపి మోసం చేస్తున్నారని, బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని, ఆధార్ నంబర్ చెప్పండని, మీ ఏటిఎం పని చేయడం లేదని, కారు గెల్చుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో, క్రెడిట్ కార్డులిమిట్ పెంచుతామని ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారని ఎస్పి గారు పేర్కొన్నారు.



ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహిరించాలని, మొబైల్‌కు వచ్చిన ఓటిపి ఎవరికి చెప్పొద్దని, గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదని, అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలని, బహు మతులు, లాటరీలు గెల్చుకు న్నారంటూ వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మ వద్దని, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్‌లోడ్ చేయ వద్దని ఎస్పి గారు వెల్లడించారు. సైబర్ నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

# నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకే సహకార సంఘాలు

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు ఆయా కుటుంబాలను బలోపేతం చేసేందుకోసం గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవాసహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకారసంఘాలు, మత్స్యసహకార సంఘాలు, కల్లుగీత కార్మికసహకార సంఘాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు సహకార సంఘాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవసరాలను గుర్తించి అందుకు తగినట్లుగా ప్రాధాన్యతగల అంశాలను ఎంచుకొని గ్రామస్థాయిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ల నిర్మాణం, జన ఔషధ మందుల షాపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తొలివిడతగా సహకార శాఖ గుర్తించిన సహకార సంఘాలతో పెట్రోల్‌బంక్‌ల నిర్మాణం, జన ఔషధ మందుల షాపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మత్స్యసహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకార సంఘాలు అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో రైస్‌మిల్స్, పెట్రోల్‌బంక్‌లు వంటి వాటికి కొరత ఉన్నందున



సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గోడౌన్ల నిర్మాణం చేపట్టడం ప్రశంసనీయమన్నారు. గొర్రెల పెంపకానికి డిమాండ్ ఉన్నందున పశుసంవర్ధక శాఖ సహకారంతో గొర్రెల పెంపకం, విక్రయాలు, మార్కెట్ సదుపాయాలతో నిరుపేదల ఆర్థికాభివృద్ధి పెరిగే అవకాశం ఉన్నందున దృష్టి సారించాలన్నారు. జిల్లా గ్రామీ ణాభివృద్ధి శాఖ సహకారంతో మహిళా సంఘాల సహకారం తీసు కోవాలని తద్వారా మహిళలు మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, పశుసంవర్ధకశాఖ అధికారి మనోహర్, మత్స్యశాఖ అధికారి నాగులు, డీసీసీబీ అధికారి నవీన్, విజయ డైరీ అధికారి హరికృష్ణ, సహకార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక పోరుపై సీఎం రేవంత్ ఫోకస్

మొదటి పేజి తరువాయి :

పరిపాలనపై పూర్తి దృష్టిని సారించి ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి సన్నద్ధమవుతున్నారు. అందులో భాగంగానే జూన్ మొదటి వారంలో వార్డుల విభజనతో పాటు రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభించాలని మూడో వారంలో సర్పంచ్‌ల రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేసుకొని జులై మొదటివారంలో షెడ్యూల్ ప్రకటించి జులై చివరి వారంలో నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆ శెడ్యూల్ ప్రకారం ఆగస్టు 2లోపు ఎన్నికల నిర్వాహణ చేపట్టాలని ఆగస్టు 10లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడుదలో పోలింగ్ జరిపే విధంగా ప్రణాళిక రచిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో 12814 గ్రామపంచాయతీలు ఉండగా 88682 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. కాగా నేడు జరిగే క్యాబినెట్‌లో గ్రామపంచాయతీ ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలను సైతం మంత్రి వర్గం చర్చించనున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హామి ఇచ్చి ఆరు గ్యారంటీల అమలుతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో ఏఐసిసి ప్రకటించిన పాంచ్‌న్యాయ్ పథకాల అమలు, ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రైతంగానికి నాటి పిసిసి అధ్యక్షులు నాటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.రెండులక్షల రూపాయల రుణమాఫిని ఒకే దఫలో మాఫీ చేస్తామని హామి ఇచ్చిన నేపథ్యంలో హామీ నిలబెట్టుకోవడానికి ఆదాయాన్ని సమకూర్చుకొని ఆగస్టు 15లోగా రుణమాఫీ చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజా పరిపాలనపై పట్టుసారించడానికి సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహా రచన చేస్తున్నారు.

# I, 5వ తరగతిలో విద్యార్థుల ప్రవేశముల కొరకు దరఖాస్తు ఆహ్వానం

*జనగామ టౌన్, మే 17 ప్రభాతవార్త :*

2024-25సంవత్సరానికి గాను జనగామ జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకుచెందిన విద్యార్థిని విద్యార్థులు 1వ తరగతికి, 5వ తరగతిలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రవేశముల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఈనెల 19నుంచి ప్రారంభ మవుతుందని, ఆఖరు తేదీ జూన్ 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు ఉంటుందన్నారు. జనగామ జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్టేషన్‌ఘన్‌పూర్ (డే స్కాలర్, రెసిడెన్షియల్) సెయింట్ థామస్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం శివునిపల్లి, పాలకుర్తి (డేస్కాలర్) సిద్ధార్థ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం, కడవెండి (డేస్కాలర్) జాన్ బ్రిటో హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం, నిడిగొండ(డే స్కాలర్, రెసిడెన్షియల్) సెయింట్ పీటర్ ఫౌండేషన్ హైస్కూల్ ఇంగ్లీష్‌మీడియం ఉన్నాయన్నారు. ఒక కుటుంబంలో ఒక విద్యార్థిని విద్యార్థికి మాత్రమే ఈ పథకం కింద అర్హులు అని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి రూ.1,50,000, పట్టణ ప్రాంతాలకు చెందిన వారికి రూ.2,00,000 మించరాదని, దరఖాస్తుతో పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, 1వ తరగతికి విద్యార్థులు 1 జూన్, 2018నుంచి 31 మే, 2019మధ్య జన్మించి ఉండావలెనని, 5వ తరగతికి విద్యార్థులు 1జూన్, 2014నుంచి 31 మే, 2015మధ్య జన్మించి ఉండవలెనని తెలిపారు. అలాగే రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ, మీసేవా ద్వారా జారీచేయబడిన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు సైజ్ కలర్ ఫోటోలు-3, పాఠశాల నుంచి గత సంవత్సర మార్కుల జాబితా జిరాక్స్ కాపీ జతచేయవలెనని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ జనగామ జిల్లా కార్యాలయం నుంచి దరఖాస్తు ఫారం పొంది పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం, ఫస్ట్‌ఫ్లోర్-యఫ్ 25 కలెక్టర్ జనగామ జిల్లాకు జూన్ 7వ తేదీ సాయంత్రం 4గంటల లోపు సమర్పించాలని తెలిపారు.

# ధాన్యం తడువకుండా జాగ్రత్త పడాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,మే17,ప్రభాతవార్త*



అకాల వర్షాల కారణంగా ధాన్యం తడువకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 2021-22 రబీ కాలానికి సంబందించిన మిల్లులు డిఫాల్ట్ కావడం వలన వారు కట్టాల్సిన 25శాతం పెనాల్టికి సంబందించి బ్యాంకు గ్యారంటీ కట్టమని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. 2023-24సంబందించిన సిఎంఆర్ డెలివరిని వేగవంతం చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డియం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబందిత అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## -డియంహెచ్‌వో కళావతిబాయి

*మహబూబాబాద్,మే17,ప్రభాతవార్త*



జిల్లాలోని ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బెస్తబజార్ సబ్‌యూనిట్ సెంటర్, మండలంలోని మల్యాల పిహెచ్‌సి పరిధిలోని వీరారంతండాను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌కె బృందం ఎలా పనిచేస్తుంది రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే నిర్వహిస్తున్న సిబ్బందికి మెరుగైన సేవలు అందించడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చుట్టూప్రక్కల మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వీరారం తండాలో పోషకాహారలోపంతో బాధపడుతున్న రెండు సంవత్సరాల బాలున్ని గుర్తించి వెంటనే ఎంజిఎంలోని ఎన్‌ఆర్‌సి విభాగానికి మెరుగైన సేవల కొరకు పంపించడం జరిగిందన్నారు. వేసవి సీజన్ నేపథ్యంలో కావాల్సినన్ని మందులు, ఓఆర్‌ఎస్ పాకెట్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో ఎ.అంబరీష, డాక్టర్ కుమార్, పిడిఎంఓ రమ, శ్రీనివాస్, ఎస్‌యుఓ, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు పర్యవేక్షించిన కలెక్టర్

## - జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, మే 17 ప్రభాతవార్త :*



జనగామ జిలా కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల మండల ప్రజాపరిషత్ పాఠశాల (ఎంపీపీఎస్)ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా శుక్రవారం సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పను లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లను పరిశీలించి పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. అలాగే వాష్ ఏరియా బేసిన్‌లలో ట్యాప్‌లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదే శించారు. విద్యుత్, కాంపౌండ్‌వాల్, గేట్ తదితర మౌళిక సదుపాయాలపై ఆరాతీసి తగిన సూచనలు చేశారు. పనులపట్ల ఎటువంటి నిర్లక్ష్యం తగదని, గుర్తించిన పనులను వేగవంతం చేసి ఈనెల 25లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశీలనలో ఆయన వెంట డీఈవో కె.రాము, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.